APTEL 2009/31957



**నష్టాల బాటలో స్టాక్ మార్కెట్లు** 2 లో..

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 27 మే 2026 | సంపుటి : 17 | సంచిక : 256 | పేజీలు : 12 | వెల : 5/-

**రిపోర్టర్లు కావలెను**
తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్



## అమెరికా.. అదే మెలిక..

- శుద్ధి యురేనియం అప్పగించాల్సిందేనని కండిషన్
- ఇరాన్‌తో చర్చలపై తాజాగా ట్రంప్ వెల్లడి

2 లో..



## అమెరికాలో కాల్పులు

- సూపర్ మార్కెట్‌లో ఘటన
- భారతీయ మహిళ మృతి

2 లో..

# తినమరిగిన కాంగ్రెస్

## తెలంగాణలో అవినీతి రాజ్యం

- అడ్డంగా దోచుకుంటున్న రేవంత్ టీం
- శంషాబాద్‌లో 180 ఎకరాలు హాంఫట్
- సింగరేణిలో కోట్ల రూపాయల బొగ్గు మాయం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు ఆరోపణలు



**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణలో అవినీతి రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. భూముల ఆక్రమణలు, రెవెన్యూలో వేలకోట్ల స్కామ్‌లు, సింగరేణిలో బొగ్గు స్కాములు జరుగుతున్నాయని అన్నారు. అడ్డంగా దోచుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆయన విరుచుకు పడ్డారు. శంషాబాద్ సమీపంలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడి పాత్ర ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్ప జెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వోను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా? కలెక్టర్ ఉన్నాడా? అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని

మిగతా 2వ పేజీలో..

# బండ్ల గ్యాస్.. ధరవు!

- వాహనదారులపై మళ్లీ పిడుగు
- సిఎన్‌జి ధరలు పెంచిన కేంద్రం
- వరుసగా నాలుగోసారి పెరుగుదల



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
కేంద్రం మళ్లీ షాకిచ్చింది. సీఎన్‌జీ ధరలను మరోసారి పెంచింది. కిలో సీఎన్‌జీపై రూ. 2 పెంచింది. పెరిగిన ధరలు మంగళవారం నుంచే అమలులోకి వచ్చాయి. తాజా పెంపుతో ఢిల్లీలో సీఎన్‌జీ ధర రూ. 81.09 నుంచి రూ. 83.09కి చేరింది. సీఎన్‌జీ ధరలను పెంచడం మే 15వ తేదీ నుంచి ఇది నాలుగోసారి కావడం గమనార్హం. మే 15వ తేదీన మొదట కిలోకు రూ. 2 పెంచగా.. అనంతరం రెండు సార్లు ఒక్క రూపాయి చొప్పున కేంద్రం పెంచింది. తాజాగా మరో రూ. 2 పెరగడంతో నాలుగోసారి సీఎన్‌జీ ధరలు పెరిగినట్లయ్యింది. గత 11 రోజుల్లో మొత్తం

మిగతా 2వ పేజీలో..

## దేశంలో అసహజ జనాభా మార్పు

- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి



2 లో..



## కర్నాటకకు కొత్త సీఎం?

- డీకేకు ముఖ్యమంత్రి పగ్గాలు అప్పగించేందుకు రంగం సిద్ధం
- సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపే యత్నం?
- కర్నాటకంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి

2 లో..



## దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలి

- డిజిపిని కలిసి కోరినట్లు నాగేశ్వర్ వెల్లడి

2 లో..

# ఇందిరమ్మ ఇన్సూరెన్స్!

- ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'
- సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు
- భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం



**హైదరాబాద్, నీలగిరివార్త :**
రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కేబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప

మిగతా 2వ పేజీలో..

# అండర్ గ్రౌండ్‌లో ఇంకా 47మంది!

- దేశవ్యాప్తంగా అజ్ఞాతంలో మావోయిస్టుల సంఖ్య
- తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కేవలం నలుగురే
- పోలీసులకు లొంగిన నరహరి, ధనమ్మకు చెక్కులు
- గణపతి తదితరులు కూడా వెంటనే లొంగిపోవాలి
- మిగిలిన మావోయిస్టులకు డీజీపీ సీవీ ఆనంద్ పిలుపు



**హైదరాబాద్, నీలగిరివార్త :**
మావోయిస్టు పార్టీలో నాలుగున్నర దశాబ్దాల పాటు పసునూరి నరహరి అలియాస్ సంతోష్ పని చేశారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మీడియా ఎదుట నరహరితోపాటు ఆయన భార్య ధనమ్మను తెలంగాణ పోలీసులు ప్రవేశపెట్టారు. మే 12వ తేదీన పోలీసుల ఎదుట నరహరి, ఆయన భార్య లొంగిపోయారు. వారిని ఈ రోజు మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. లొంగిపోయిన వారిద్దరికి రూ. 25 లక్షలు, రూ. 20 లక్షలు చొప్పున డీజీపీ చెక్కులు అందజేశారు. అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో తెలంగాణాకి చెందిన వారు ముగ్గురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఒకరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు 15, జార్ఖండ్ 13, ఒడిశాకు చెందిన 15 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని వివరించారు. 2024 నుండి ఇప్పటి వరకు 822 మంది మావోయిస్టులు లొంగిపోయారని పేర్కొన్నారు. మొత్తం 334 ఆయుధాలతో వీరంతా తెలంగాణా పోలీసులు

మిగతా 2వ పేజీలో..

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

- కేంద్రమంత్రి బండి విమర్శలు
- ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రం మధ్యవర్తి మాత్రమేనని వెల్లడి
- రవాణా ఖర్చులతో సహా నిధులు మొత్తం కేంద్రానివేనని స్పష్టం
- యుద్ధ ప్రాతిపాదికన కొనుగోళ్లు చేపట్టాలని సూచన
- అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

2 లో..



# యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం విఫలం

- యుద్ధ ప్రభావంతోనూ సరఫరాలో అంతరాయం
- రైతులు పంట వ్యర్థాలను తగులబెట్టవద్దు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**
యూరియా సరఫరావిషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మరోమారుఆరోపించారు. యుద్ధ ప్రభావంతో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌కు ముందే కేంద్రాన్ని పలు మార్లు కోరినా సరఫరా సమస్య కొనసాగుతోందన్నారు. యూరియా సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని చెప్పారు. ఇకపోతే రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని

మిగతా 2వ పేజీలో..

# మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్ఎంసి విభజన

- నగరంలో మంచినీటి సమస్యను పట్టించుకోని ప్రభుత్వం
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపణ



**హైదరాబాద్, నీలగిరివార్త :**
కేసీఆర్ హయాంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారని టీబీజేపీ అధ్యక్షుడు రామ చందంరావు ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా హైదరాబాద్‌లోని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని, మజ్లిస్ ఒత్తిడితో

మిగతా 2వ పేజీలో..

# నేటినుంచి టిడిపి మహానాడు

- వర్చువల్ విధానంలో రెండ్రోజుల పండగ
- పార్టీ నేతలతో చర్చించిన అధినేత చంద్రబాబు




**అమరావతి, నీలగిరివార్త :**
టీడీపీ మహానాడు 2026రెండ్రోజుల పాటు జరుగనుంది. బుధ, గురువారాల్లో ఈసారి పూర్తిగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నారు. దీనిని వివిధ మాధ్యమాల ద్వారా ప్రసారం చేస్తారు. ఈ విషయాన్ని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు, గ్రామ స్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహానాడు నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశర చేశారు. తెలుగు వారు ఆసక్తిగా ఎదురు చూసే కార్యక్రమం మహానాడు అని, పార్టీకి అది ఒక భావోద్వేగమని సీఎం చంద్రబాబు అన్నారు. మహానాడు ద్వారా పార్టీ ప్రజలకు ఏ సందేశం ఇస్తుందో అన్న ఆసక్తి అందరిలో ఉంటుందని చెప్పారు. గతంలో కోవిడ్ సమయంలో కూడా డిజిటల్ పద్ధతిలో మహానాడు నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను

మిగతా 2వ పేజీలో..

## ఒడిషాలో విషాదకర ఘటన

- సెప్టిక్ ట్యాంక్ కూలి ఆరుగురు కూలీల మృతి

2 లో..



## ఏసీబీ వలలో మరో అవినీతి చేప

- పదివేలు తీసుకుంటుండగా సర్వేయర్ పట్టివేత

2 లో..

# చొరబాటుదారులూ పారిపోండి

- వెళ్లగొట్టకముందే పారిపోతే మంచిది
- జైల్లో పెట్టి తిండి పెట్టేది లేదు
- బంగ్లాదేశ్ వలసదారులకు సిఎం సువేందు హెచ్చరిక
- సరిహద్దులకు చేరుకుంటున్న అక్రమ వలసదారులు



**కోల్‌కతా, నీలగిరివార్త డెస్క్:**
పశ్చిమబెంగాల్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమవలసదారులపై చర్యలను సువేందు అధికారి ప్రభుత్వం ముమ్మరం చేసింది. అక్రమవలసదారులను వారి స్వదేశానికి పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగానే బెంగాల్‌లోని అక్రమవలసదారులపై సువేందు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. బంగ్లాదేశీయులను వారి స్వదేశానికి పంపేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో సీఎం బెంగాల్ సీఎం సువేందు అధికారి చొరబాటుదారులకుతీవ్ర హెచ్చరికలు చేశారు. బెంగాల్ నుంచి వెళ్లగొట్టకముందే పారిపోవాలని సూచించారు. బంగ్లా ప్రజలు స్వచ్ఛందంగా వెళ్లకపోతే.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతమున్న విదేశీయుల చట్టానికి లోబడే తాము ఈ చర్యలు తీసుకుంటున్నట్లు

మిగతా 2వ పేజీలో..

# ఎబోలాపై ఆందోళన అవసరం లేదు

- అన్ని ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర



**హైదరాబాద్, నీలగిరివార్త :**
ఎబోలా వైరస్‌పై తెలంగాణ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎబోలా కేసులు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఎబోలా లక్షణాలు ఉన్న వారిని గుర్తించలేదని పేర్కొన్నారు. ఎబోలాపై రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కట్టుదిట్టమైన స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని

మిగతా 2వ పేజీలో..

# ఏసీబీ వలలో మరో అవినీతి చేప

**పదివే లంచం తీసుకుంటుండగా సర్వేయర్ పట్టివేత**

**జోగులాంబగద్వాల, నీలగిరివార్త :** ఎసిబి వలలో మరో అవినీతి చేప చిక్కింది. భూముల సర్వే చేయడానికి ఫిర్యాదుదారుడి నుంచి లంచం తీసుకుంటూ జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల సర్వేయర్ బ్రహ్మయ్య అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. తన భూమిని సర్వే చేయాల్సిందిగా మండల సర్వేయర్ బ్రహ్మయ్యను బాధితుడు ఆశ్రయించగా రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో పక్కా వ్యూహం మేరకు పట్టుకున్నారు. నిందితుడి నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, ఆయనపై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టుకు తరలించనున్నారు.

# ఒడిషాలో విషాదకర ఘటన

**సెప్టిక్ ట్యాంక్ కూలి ఆరుగురు కూలీల మృతి**

**భువనేశ్వర్ :** ఒడిశాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కళహండి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగిన ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. కళహండి జిల్లాలోని గౌడకర్లాంకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో సెంట్రింగ్ తీయడానికి మేస్త్రి దిగాడు. సెంట్రింగ్ తీస్తున్న సమయంలో అది కూలిపోయింది. దీంతో మేస్త్రి అందులో చిక్కుకుపోయాడు. మేస్త్రిని కాపాడేందుకు మరో ఐదుగురు సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగారు. లోపలికి దిగిన ఆ ఐదుగురు కూడా ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. గ్రామస్థులు వెంటనే స్పందించి మొత్తం ఆరుగురిని వెలికి తీశారు. హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌కు తరలించే సమయానికే వారు ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. చనిపోయిన వారిలో ముగ్గురు మేస్త్రిలు, ఒక కార్మికుడు, ఇంటి యజమాని, అతడి కుమారుడు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.

# దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలి

**డిజిపిని కలిసి కోరినట్లు నాగేశ్వర్ వెల్లడి**

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ కలిశారు. సామాజిక మాధ్యమాల్లో తనపై చేస్తున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు తెలిపారు. తన వ్యాఖ్యలను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. ఏపీ పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఇటీవల ఓ టీవీ ఛానెల్‌లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో ఆయనపై ఏపీలో పలు చోట్ల కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో నాగేశ్వర్‌ను అరెస్టు చేసేందుకు ఏపీ పోలీసులు తెలంగాణకు చేరుకున్నారంటూ ప్రచారం జరిగింది. దాన్ని ఏపీ ప్రభుత్వం ఖండించింది. ఇదంతా అసత్య ప్రచారమని స్పష్టం చేసింది.

# శుద్ధి యురేనియం అప్పగించాల్సిందే

**ఇరాన్‌తో చర్చలపై తాజాగా ట్రంప్ వెల్లడి**

**వాషింగ్టన్, నీలగిరివార్త డెస్క్ :** అమెరికా-ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో అణు కార్యక్రమం కీలకాంశంగా మారింది. శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవాలని అమెరికా కోరుతుండగా, అందుకు ఇరాన్ పూర్తిగా అంగీకరించడం లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అధికంగా శుద్ధి చేసిన యురేనియంను అమెరికాకు అప్పగించాలని, లేదంటే అంతర్జాతీయ పర్యవేక్షణలో పూర్తిగా ధ్వంసం చేయాలని ట్రంప్ స్పష్టం చేశారు.

# దేశంలో అసహజ జనాభా మార్పు

**ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు.. హోంమంత్రి అమిత్ షా వెల్లడి**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహజ జనాభా మార్పు'పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని తెలిపారు.

# నష్టాల బాటలో స్టాక్ మార్కెట్లు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త బిజినెస్ డెస్క్:**
లాభాల స్వీకరణ కారణంగా దేశీయ సూచీలు మంగళవారం నష్టాల బాట పట్టాయి. సోమవారం సూచీలు భారీ లాభాలు ఆర్జించిన నేపథ్యంలో గరిష్ఠాల వద్ద మదుపర్లు అమ్మకాలకు మొగ్గు చూపడం ప్రతికూలంగా మారింది. మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి (95.68) బలహీనపడడం నెగెటివ్‌గా మారింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ రాజుకున్న నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాలతో రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (76,488)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 250 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత పైకి వచ్చింది. అయితే చివర్లో అమ్మకాల వల్ల సూచీలు మళ్లీ నష్టాల బాట పట్టాయి. చివరకు సెన్సెక్స్ 479 పాయింట్ల నష్టంతో 76,009 వద్ద రోజును ముగించింది.

# అమెరికాలో కాల్పుల ఘటన

**సూపర్ మార్కెట్‌లో కాల్పుల్లో భారతీయ మహిళ మృతి**

**వాషింగ్టన్, నీలగిరివార్త డెస్క్:**
అమెరికాలో విషాద ఘటన చోటుచేసుకుంది. వర్జీనియా రాష్ట్రంలోని ఒక సూపర్ మార్కెట్‌లో మే 23 శనివారం గుజరాత్‌కు చెందిన భారతీయ మహిళ దారుణ హత్యకు హత్యకు గురయ్యారు. మృతురాలు బిజాపూర్ ప్రాంతంలో మెహసానా జిల్లా జంత్రాల్ గ్రామానికి చెందిన మేఘనా పటేల్‌గా గుర్తించారు. మేఘ్నా పటేల్ దుకాణం లోపల ఉండగా.. ఆ సమయంలోనే ఓ దుండగుడు కస్టమర్ తరహాలో లోపలికి వచ్చి సెకన్ల వ్యవధిలోనే ఆమెపై కాల్పులు జరిపాడు. దుండగుడు ఆమెపై విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ ఘటనకు సంబంధించి సీసీటీవీ ఫుటేజ్‌లో దృశ్యాలు కూడా బయటకు వచ్చాయి. ఈ కాల్పులు దోపిడీ ఉద్దేశంతోనే జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కర్నాటకంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి

- డీకేకు పగ్గాలు అప్పగించేందుకు రంగం సిద్ధం
- సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపే యత్నం?

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**



కర్ణాటకలో నాయకత్వ పోరుకు తెరపడనున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం. సిఎం మార్పు లేదని బయటకు చెబుతున్నా, డికె శివకుమార్‌కు పగ్గాలు అందించేందుకు కాంగ్రెస్ రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల మూడేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మరోసారి నాయకత్వ సమస్య తెరపైకి వచ్చింది. పార్టీ అధిష్ఠానం సిద్ధరామయ్య, డీకేలను న్యూఢిల్లీకి పిలవడంతో ఎట్టకేలకు సమస్య కొలిక్కి వచ్చినట్టు చెబుతున్నారు. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు అధిష్ఠానం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసి కేంద్రంలో కీలక పాత్ర పోషించాల్సిందిగా కోరిందని తెలుస్తోంది. తగిన సమయం తీసుకుని నిర్ణయం చెప్పాల్సిందిగా ఆయనకు సూచించినట్టు చెబుతున్నారు. దీంతో సిద్ధరామయ్య రెండు, మూడు రోజుల్లో రాజీనామా చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే ఢిల్లీ సమావేశంలో చర్చించినట్టు కాంగ్రెస్ అధిష్ఠానం చెబుతున్నప్పటికీ ఈ సమావేశంలో రాష్ట్రంలో నాయకత్వ మార్పిడిపై ప్రధానంగా చర్చ జరిగినట్టు చెబుతున్నారు. డీకే శివకుమార్‌కు అధికారాన్ని (సీఎం) బదిలీ చేసేందుకు అధిష్ఠానం ఏకగ్రీవంగా మద్దతు పలికిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సుమారు 6 గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌తో పాటు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రణ్‌దీప్ సూర్జేవాలా పాల్గొన్నారు. కర్ణాటకలో జరిగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. సీఎం పదవిని సిద్ధరామయ్య చేపట్టారు. అయితే డీకే శివకుమార్‌తో రెండున్నరేళ్ల చొప్పున పదవీకాలం పంచుకునేందుకు అప్పట్లో నిర్ణయం జరగిందని ఆయన వర్గం చెబుతోంది. ఈ వాదనను సిద్ధరామయ్య తోసిపుచ్చారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని, అయితే అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని తరచు చెబుతున్నారు.

# ఎబోలాపై ఆందోళన అవసరం లేదు

మొదటిపేజీ తరువాయి..
వివరించారు. ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. డీఆర్సీ, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్కానింగ్ చేస్తున్నామన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యేక వైద్య బృందాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో 10 పడకల ఐసోలేషన్ వార్డు ఇప్పటికే సిద్ధంగా ఉంచామన్నారు. డాక్టర్ సునీల్ కుమార్ నోడల్ అధికారిగా నియామించినట్లు చెప్పారు. అనుమానితుల సాంపుల్స్‌ను మహారాష్ట్ర పుణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపామన్నారు. విదేశాల నుంచి 58 మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు చేరుకున్నారన్నారు. వారిలో ఎవరికీ ఎబోలా లక్షణాలు లేవని తెలిపారు. 58 మందిని 21 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో అధికారులు ఉంచారని గుర్తు చేశారు.



# తినమరిగిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..
ఆర్డీవో చెబుతున్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా వినకుండా.. ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరించారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు.'కాంగ్రెస్ హఠావో - సింగరేణి బచావో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపాయిల అవినీతి జరుగుతోందంటూ ఈ సందర్భంగా హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.



# బండ్ల గ్యాస్.. ధరవు!

మొదటిపేజీ తరువాయి..
రూ.7 వరకు ధరలు పెరగడంతో వాహనదారులు, ఆటో, క్యాబ్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలపై అదనపు భారం పడనుంది. ఎన్నికల ముందు ఇంధన ధరలు పెంచబోమని పదేపదే ప్రకటించిన కేంద్రం.. ఎన్నికలు ముగిశాక వరుసగా ధరలు పెంచుకుంటూ పోతున్నది. తాజాగా మరోసారి ఇంధన ధరలను పెంచింది. సోమవారం నాడు పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 2.61, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2.71చొప్పున ధరలు పెరిగాయి. తాజా పెంపుతో మే 15నుంచి లీటర్‌కు మొత్తం పెంపు రూ.7.5కు చేరింది. గడచిన 11 రోజుల్లో ఇంధన ధరలు పెరుగడం ఇది నాలుగోసారి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 99.51 నుంచి రూ. 102.12 చేరుకోగా లీటర్ డీజిల్ ధర రూ. 92.49 నుంచి రూ. 95.20కి పెరిగింది.

# ఇందిరమ్మ ఇన్సూరెన్స్

మొదటిపేజీ తరువాయి..
ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఈ కమిటీ సమావేశం జరిగింది. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'ల ప్రగతిని సమీక్షించారు. రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. జూన్ 2 నుండి 12వరకు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా-శిశు రక్షణ, గృహ నిర్మాణం,పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు నిర్వహించాలని నిర్దేశించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహస్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు)ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. ఈ మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు.

# అండర్ గ్రౌండ్‌లో ఇంకా 47మంది!

మొదటిపేజీ తరువాయి..
ఎదుట లొంగిపోయారని చెప్పారు. ఇక తెలంగాణా పోలీసులు ముందు లొంగిపోయిన ఒడిశాకి చెందిన మావోయిస్టులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన మావోయిస్టులను త్వరలో వారి ప్రాంతాలకు వెళ్లి స్వయంగా కలుస్తానని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. తెలంగాణాకు చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్షణరావు అలియాస్ గణపతితోపాటు జాడే రత్న బాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు లొంగిపోవాలని ఈ సందర్భంగా వారికి డీజీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్‌తోపాటు సదుపాయాలు కల్పిస్తామని అజ్ఞాతంతో ఉన్న మావోయిస్టులకు డీజీపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. 2026, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఈ సందర్భంగా వందల సంఖ్యలో మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అలాగే పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు నిరంతరాయంగా చేపట్టిన కూంబింగ్ కారణంగా భారీ సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. ఇక ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం రివార్డులు అందజేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

**కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**



**కరీంనగర్, నీలగిరివార్త :** రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలం అయ్యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వానివా, రాష్ట్ర ప్రభుత్వానివా అన్న విషయంపై సమాధానం చెప్పాలన్నారు. ధాన్యం రవాణా ఖర్చులను కూడా పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరిస్తోందన్నారు. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఇకనైనా బేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని కోరారు.

# యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం విఫలం

మొదటిపేజీ తరువాయి..
మంత్రి తుమ్మల సూచించారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం రైతుల భవిష్యత్తుకే ప్రమాదమని ఆయన హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం పూర్తిగా దెబ్బతింటుందని, నేలలోని పోషకాలు తగ్గిపోవడంతో యూరియా, పురుగుమందుల ప్రభావం కూడా తగ్గిపోతుందని మంత్రి తెలిపారు. అందువల్ల పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని రైతులకు సూచించారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలుఅందజేస్తామని మంత్రి వెల్లడించారు. అయినప్పటికీ పంట అవశేషాలను కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాటిలైట్ సాంకేతికత ద్వారా పంట అవశేషాల దహనాన్ని గుర్తిస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రాష్ట్రంపై బీజేపీ చేస్తున్న విమర్శలు అన్యాయమని మంత్రి వ్యాఖ్యానించారు.

# మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్ఎంసి విభజన

మొదటిపేజీ తరువాయి..
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని రామచందర్‌రావు దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో డివిజన్ల ఏర్పాటుపై ఇప్పటికీ అధికారులకు ఒక క్లారిటీ లేదని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని మతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. మంగళవారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు.

# నేటినుంచి టిడిపి మహానాడు

మొదటిపేజీ తరువాయి..
దృష్టిలో ఉంచుకుని మరోసారి వర్చువల్ విధానాన్నే ఎంచుకున్నామని చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున వర్చువల్ రూపంలో మహానాడు నిర్వహించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 1845 క్లస్టర్ల పరిధిలో మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీ ఎదుగుదలకు, కార్యకర్తలు నాయకులుగా ఎదగడానికి క్లస్టర్ విధానం ఉపయోగపడుతుందని వివరించారు. ఈసారి 'స్త్రీశక్తి' థీమ్‌తో మహానాడు నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. క్లస్టర్ల వారీగా క్షేత్రస్థాయిలో జరిగే మహానాడులో రాష్ట్రస్థాయి నాయకులు కూడా పాల్గొంటారని సీఎం చంద్రబాబు తెలిపారు. మహానాడులో సరైన మార్గనిర్దేశర చేసుకుని వాటిని అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరిలో జవాబుదారీతనం ఉండాలని.. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలు అన్ని విధాలా సాధికారత సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించడంతో పాటు రాష్ట్రాభివృద్ధికి పునరంకితమయ్యేలా మహానాడును నిర్వహించుకుందామని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

# చొరబాటుదారులూ పారిపోండి

మొదటిపేజీ తరువాయి..
వెల్లడించారు. 'ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే పారిపోండి' అంటూ ముఖ్యమంత్రి తాజాగా హెచ్చరించారు. బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల అంశంపై మాట్లాడుతూ, కొత్త చట్టంతో కాకుండా ప్రస్తుతం ఉన్న విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించ డానికి సిద్ధంగా ఉన్నట్టు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని తెలిపారు. బంగ్లా అక్రమ చొరబాటుదారులను జైళ్లకు పంపవద్దని తాను పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. 'వారికి మనమెందుకు ఆతిథ్యం ఇవ్వాలని దేశ వనరులను మనం ఎందుకు దుర్వినియోగం చేయాలి. చొరబాటుదారులు ఏమైనా మన అల్లుళ్లా?' అని ప్రశ్నించారు. బంగ్లా పౌరులు స్వచ్ఛందంగా, శీఘ్రుంగా వెళ్లకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్దఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని.. వారిని తిరిగి తీసుకువెళ్లడం అక్కడి ప్రభుత్వ బాధ్యత అని సువేందు పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైల్లో పెట్టొద్దని పోలీసులను ఆదేశించినట్లు తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీటి ఎద్దడిలో ప్రజలకు అండగా 15వ వార్డు కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్

## వాటర్ ట్యాంకర్లతో తాగునీటి సరఫరా

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

వేసవి తీవ్రత పెరగడంతో సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో, స్థానిక 15వ వార్డు కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వార్డులో నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అవసరమైన ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయిస్తూ, ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

కేవలం ట్యాంకర్లు పంపించడం మాత్రమే కాకుండా, నీరు సరైన ప్రాంతాలకు చేరుతున్నదా లేదా, ప్రతి కాలనీ ప్రజలకు సమానంగా అందుతున్నదా అనే అంశాలను దగ్గరుండి స్వయంగా పర్యవేక్షిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు నీటి కోసం ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటుండటంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్ చురుకైన పాత్ర పోషించడం పట్ల 15వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నీటి కొరత సమయంలో అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న పిల్లల భవాని రమేష్ సేవలు అభినందనీయమని పలువురు స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి సేవా భావంతో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులు అవసరమని వార్డు వాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు.





## గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటి డాగ్ 'రోలెక్స్' తనిఖీలు.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు నడిగూడెం మండల వ్యాప్తంగా గంజాయి నిర్మూలనక ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నార్కోటి డాగ్ రోలెక్స్ తో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అజయ్ కుమార్ మాట్లాడుతూ. గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్,టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు,బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించారు.ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని తెలిపారు.డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు.ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. మండల వ్యాప్తంగా గంజాయి పై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, నాయకులు గుండు శ్రీనివాస్,పందిరి వెంకటరెడ్డి, కాసాని వెంకన్న,పల్లపు శ్రీనివాస్, మహమూద్, నాగభూషణం,కాసాని శివ,బడేటి శ్రీనివాస్, కాసాని పుల్లయ్య ఇస్మాయిల్, సంజీవరెడ్డి,రామిరెడ్డి, మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఉమామహేశ్వర స్వామి దేవాలయం మఠం బండ లో వీరభద్రుని విగ్రహం లభ్యం

**దేవరకొండ నీలగిరి వార్త**




దేవరకొండ పట్టణంలోని ఘాజీ నగర్ గ్రామ సమీపన గల ఉమామహేశ్వర స్వామి దేవాలయం మఠం బండ గుడిపై పురాతనమైన వీరభద్రుని విగ్రహం లభ్యమైనట్టు దేవాలయ అధ్యక్షులు సంబడం జయరాములు, ముసిని వేణు తెలిపారు. ఇటీవల మఠం బండపై ఉన్న ఉమామహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి మంగళవారం దేవాలయానికి కుడువైపున ప్రతి పురాతనమైన వీరభద్రుని విగ్రహం కాళ్ల భాగాలు విరిగి ఉన్నటువంటి విగ్రహం లభ్యమైనట్లు తెలిపారు. ఈ దేవాలయం సుమారు 800 సంవత్సరాల క్రిందటే నిర్మితమై ఉన్నట్లుగా చారిత్రక ఆధారాలు తెలుస్తున్నాయి. ఆనాటి జిల్లా దుర్గ నిర్మాణ రాజులు సైతం ఈ దేవాలయం నిర్మించినట్లు తెలిపారు.

## గ్రామీణ వైద్యుడు కృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

.నడిగూడెం మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యుడు కందాల కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు నడిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు 25 వేల రూపాయల నగదును మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, బాణాల సతీష్ కుమార్,గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోళ్ల నర్సిరెడ్డి,వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పందిరి వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,కాసాని వెంకన్న,ఎలక రామిరెడ్డి,బీరవెల్లి సురేందర్ రెడ్డి, తోట శ్రీనివాస్, కత్తి విజయ్, దేవరంగుల నాగభూషణం, షేక్ మౌలానా, శ్రీరాముల శ్రీనివాస్,ఎద్దు రమేష్, శ్రీబీరవల్లి సుధాకర్ రెడ్డి,మండవ నర్సయ్య, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఎంసి డ్యాన్స్ స్టూడియో లో కొనసాగుతున్న సమ్మర్ డాన్స్ శిక్షణ

**దేవరకొండ నీలగిరి వార్త**

చిన్నారులలో కళలను కళా నైపుణ్యాలను వెలికితీయడంతోపాటు వేసవి డ్యాన్స్ క్యాంపులు ఎంతో దోహదం చేస్తాయని దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి అన్నారు. గత నెల రోజులుగా జరుగుతున్న ఈ డ్యాన్స్ సమ్మర్ క్యాంపు చిన్నారులలో ఎంతో ఉత్సాహాన్ని నింపింది అని తెలిపారు. తల్లిదండ్రులు సైతం నృత్యాలను చూసి ప్రోత్సహించడం మంచి శుభ పరిణామం తెలిపారు. ఈ సందర్భంగా కొండల్ మాస్టర్ను సీఐ వెంకట్ రెడ్డి అభినందించారు. వేసవికాలంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు శు భాకాంక్షలు తెలిపారు.




## మైనంపల్లి అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పై అవగాహన

**దేవరకొండ నీలగిరి వార్త**

గర్భిణీలు గర్భం దాల్చిన నుండి బిడ్డను కనే వరకు పౌష్టిక ఆహారం తీసుకోవాలి సర్పంచ్ రాంసింగ్ నాయక్గర్భిణి మహిళలు మంచి విటమిన్ లు ఉన్న పౌష్టిక ఆహారం తీసుకోవాలని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ అన్నారు. మంగళవారం మైనంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారం గురించి ప్రజలకు. గర్భిణి మహిళలకు వివరించారు.ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్.అంగన్వాడీ టీచర్లు కమిలి. బుజ్జి.లచ్చి. ఏఎన్ఎం లు స్వాతి.విజయ. విద్యావతి. మహిళ సంఘం అధ్యక్షురాలు అంజమ్మ.గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## కరెంట్ షాక్‌తో గుడితండా వాసి మృతి: కేసు నమోదు

**దేవరకొండ నీలగిరి వార్త**



కరెంట్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మల్లేపల్లి మండలం గుడితండా గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... గుడితండా గ్రామానికి చెందిన నేనావత్ చందు (52, వృత్తి: చేపలు పట్టడం) సోమవారం (మే 25) సాయంత్రం చేపల వేటకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చాడు.?తడిసిన బట్టలను ఇంటి వరండాలో ఉన్న స్టే వైర్ దండెంపై ఆరవేస్తుండగా, గాలిదుమారానికి ఇంటి సర్వీస్ వైర్ సదరు స్టే వైర్‌కు తగిలింది. దీంతో చందు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై స్పృహతప్పి పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని దేవరకొండ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి కొడుకు నేనావత్ ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## హనుమాన్ నగర్‌లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ తక్షణ చర్యలు

### మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్ ముత్యాల చంద్రకళ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని అన్ని వార్డులలో మురికి కాలువలలో చెత్త ప్లాస్టిక్ కవర్లు వేయవద్దని తద్వారా మురికి కాలువలు చెత్త ప్లాస్టిక్ కవర్లతో పేరుకు పోయి మురుగునీరు రోడ్డుపై చేరుతుందని ప్రజలు మురికి కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు.స్థానిక హనుమాన్ నగర్ (9వ వార్డు) లోని మురికి కాలువలు పూడికతో నిండిపోయి, దుర్వాసన రావడంతో పాటు మురుగునీరు రోడ్డుపైకి ప్రవహిస్తోందని 9వ వార్డు కౌన్సిలర్ ముత్యాల చంద్రకళ శేఖర్ మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కౌన్సిలర్ విజ్ఞప్తిపై కమిషనర్ తక్షణమే స్పందించారు.మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి స్వయంగా శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు పారిశుధ్య సిబ్బందితో కలిసి హనుమాన్ నగర్ లో పర్యటించారు. రోడ్డుపై నిలిచిన మురుగునీటిని, మురికి కాలువలను ఆయన దగ్గరుండి పరిశీలించారు. అనంతరం సిబ్బందితో కలిసి కాలువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలను మరియు పూడికను పూర్తిగా తొలగించారు. మురుగునీరు సజావుగా సాగిపోయేలా తగిన చర్యలు చేపట్టారు.?ఈ సందర్భంగా 9వ వార్డు కౌన్సిలర్ ముత్యాల చంద్రకళ మరియు స్థానిక ప్రజలు మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డికి, అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్యను వివరించిన వెంటనే స్పందించి, స్వయంగా వచ్చి పనులు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

?ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు ముత్యాల రవికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, గుప్తే, మున్సిపల్ జవాన్లు మరియు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## బాల్య వివాహాల నిర్మూలనతోనే మహిళా సాధికారత సాధ్యం జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 26**

మునగాల;రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక"మహిళా వారోత్సవాలలో భాగంగా మునగాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై మంగళవారం మహిళా శిశు సంక్షేమశాఖ అంగన్‌వాడీ సూపర్వైజర్ శ్రీలత మరియు ఐ.సి.పి.ఎస్. విద్యాసాగర్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య హాజరై మాట్లాడుతూ, సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతారని, వారి చదువు మధ్యలోనే ఆగిపోయి భవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల నిరోధక చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

తెలంగాణ 'స్నేహ గ్రూపుల'పై అవగాహన:ఇదే క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలికలరక్షణ, వారిహక్కుల కోసం ఏర్పాటు చేసిన "స్నేహ గ్రూపుల" ప్రాముఖ్యతను ఆమె వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలు, యువతులు తమ సమస్యలను పంచుకోవడానికి, బాల్య వివాహాలు, వేధింపుల వంటి సామాజిక అరిష్టాలపై పోరాడటానికి ఈ స్నేహ గ్రూపులు ఒక అద్భుతమైన వేదికగా పనిచేస్తున్నాయని తెలిపారు. బాలికలు ధైర్యంగా ముందడుగు వేసి ఈగ్రూపుల ద్వారా లభించే ప్రభుత్వ సహాయాన్ని, రక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అంగన్‌వాడీ సూపర్వైజర్ శ్రీలత మాట్లాడుతూ, గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానిక మహిళలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆడపిల్లలను భారంగా భావించకుండా ఉన్నతచదువులు చదివించి,వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించాలని తల్లులకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలఅధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్,ఉపసర్పంచ్, కాసార్ల వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ బి చంద్రశేఖర్,మహిళాసాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్ ,అంగన్‌వాడీ కార్యకర్తలు,మహిళా సంఘాల ప్రతినిధులు, కిషోర బాలికలు మరియు గ్రామస్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల కోసం ఎంప్లాయిస్ యూనియన్ పోరాటం.

దేవరకొండ నీలగిరి వార్త

పోరాటాలు చేసి చివరకు ఆర్టీసీలో కలిసి వచ్చే సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేసి ఉద్యమ కార్యచరణ చేయడం జరిగిందని దేవరకొండ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి తెలియజేసినారు.
ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. కార్మిక వర్గ శ్రేయస్ కోసం సిపిఐ పార్టీ ఎప్పుడు ముందుండి పోరాడుతుందని అన్నారు.ఆరు సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 24 ఫిబ్రవరి 2026న చలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహించి కార్మికుల సమక్షంలో తేదీ 13 మార్చ్ 2026న సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని తేదీ 22 ఏప్రిల్ 2026న సమ్మె ప్రారంభమైన తర్వాత ప్రభుత్వం యాజమాన్యం స్పందించి చర్చలకు పిలిచి 32 డిమాండ్లను అంగీకరించిందని, ఆర్టీసీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా విలీనం చేస్తామని 2021 వేతన సవరణను 11% గా అమలు చేయడానికి మరియు ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలను కొనసాగించుకోవడానికి, ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ కి ఆదేశాలు ఇవ్వటం జరిగిందని తెలియజేశారు.




# విదులపట్లనిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ"అలసత్వం వహిస్తున్న"మునగాల విద్యుత్ ఏ.ఈ. "పై శాఖపరమైనచర్యలు తీసుకోవాలి"

## "గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 26

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామంలో,11 కెవి విద్యుత్ లైన్. ఎల్ టి లైన్ కు.తగిలిగ్రామ పంచాయతీకి సంబంధించిన 20 వీధి లైట్లు. మరియు. దాదాపు గా 15 మంది, ఇండ్లలో, 15 ఫ్యాన్ లు.వారి ఇండ్లలో. లైట్లు. 15 కి పైగా.కాలి పోయాయి.ఇట్టి సమస్య తో పాటు,గ్రామంలో ఉన్న వివిధ సమస్యలు. సంబంధిత గ్రామ మండల డివిజన్ మరియు జిల్లా స్థాయి అధికారుల దృష్టికి. వినతి పత్రం మరియు చరవాణి ల ద్వారా. మూడు నెలల నుంచి. చెపుతున్న. వారి నిర్లక్ష్యం ద్వారా ఇలాంటి అనర్థాలు జరుగుతున్నాయని గ్రామసర్పంచ్ వేమూరి సత్యనారాయణ ఆవేదన వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అలాగే గతంలో గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫారం వద్ద.అగ్రికల్చర్ విద్యుత్తు సంబంధించిన వైర్లు గ్రామాలకు వచ్చే ఎల్ టి లైన్ మీద పడి.షాక్ సర్క్యూట్ కారణంగా. మంటలు చెలరేగి ఒకరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు అలాగే పొలాలలో తోటలో.మంటలు సంబవించి. పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డది.అప్పుడు వివిధ గృహాలలో లైట్లు టీవీలు ఇంట్లో ఉన్న మోటార్లు.వివిధ మోటర్లు కాలిపోయి ఆర్థికంగా నష్టం జరిగింది.ఇదంతా కేవలం మునగాల విద్యుత్ ఏ.ఈ. నిర్లక్ష్య వైఖరికి.కారణం అలాగే ప్రజా ప్రతినిధులపట్ల,అనుచిత వైఖరి.విధులపట్లబాధ్యత లేకుండా వ్యవహరించడం అలాగే నర్సింహాపురంగ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన మహిళలకు. ఉచిత గర్భాశయ ముఖద్వారం పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో కేవలం ఒక కాంట్రాక్టర్. మెప్పుకోసం విద్యుత్ సరఫరా ఆపి.దాదాపుగా 50 మంది మహిళలకు ఉచిత పరీక్షలు నిర్వహించే అవకాశాలు లేకుండా చేశారని అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల పాటు జరుగుతున్న ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో. వివిధ శాఖల అధికారులు. సమావేశాలు ఏర్పాటు చేస్తూ అవగాహన కల్పిస్తూ తదితర సమస్యల పరిష్కారానికి క్రుషి చేస్తున్న కేవలం ఒక్క విద్యుత్ శాఖ అధికారులు మాత్రమే ఎలాంటి సమావేశాలు ఏర్పాటు చేయలేదని,సమస్యలపై విన్నవించిన పట్టించుకోని,ఇలా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మునగాల విద్యుత్తు ఏ.ఈ. పై శాఖాపరమైన చర్యలు తీసుకోని గ్రామంలో ఉన్న పలుసమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా స్థాయి అధికారులను కోరారు, ఈకార్యక్రమంలో,గ్రామానికి చెందిన సంబంధిత బాధిత కుటుంబాలకు చెందినవారు పాల్గొన్నారు.



# దేవరకొండ మోడల్ స్కూల్ హాస్టల్ ఏఎన్ఎం దరఖాస్తులకు ఆహ్వానం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్, పెంచికల్పహాడ్ నందు ఏఎన్ఎం పోస్ట్ కు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎంఈఓ మాతృనాయక్ మంగళవారం తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత తో పాటు ఏఎన్ఎం ధ్రువపత్రం కలిగి ఉన్న 18 నుంచి 44 ఏండ్ల వయసుగల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎస్సీ, ఎస్టి, బీసీ అభ్యర్థులకు ఐదేళ్ల సడలింపు, దివ్యాంగులకు పదేళ్ల వయసు సడలింపు ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు మండలంలో మండల విద్యా వనరుల కేంద్రం ఎం ఆర్ సి నందు ఈనెల 30వ తేదీలోపు అప్లికేషన్ మరియు జిరాక్స్ సర్టిఫికెట్లతో ఇవ్వాలని తెలిపారు.

# ఏడవ రోజు కొనసాగుతున్న వివో ఏల నిరాహార దీక్షలు

**వివో ఏ లకు కనీస వేతనం 20000 ఇవ్వాలి**

**ఎస్సీ ఆర్ పి ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీ వర్తింప చేయాలి**

**అర్హులైన వివో ఏ లకు సిసి పదోన్నతి కల్పించాలి**

**వివో ఏ సాధారణ మరియు ఆరోగ్య బీమా పథకం 20 లక్షలు చేయాలి**

**ట్యాబ్ మరియు నెట్ సౌకర్యం కల్పించాలి**

**58 జీవోను సవరించాలి**

**పాల్వాయి బాలయ్య**

మద్దిరాల నీలగిరి వార్త మే 27

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలంలో వివోఏల నిరాహార దీక్షలు మంగళవారానికి ఏడవ రోజు కొనసాగాయి మండల వివో ఏల అధ్యక్షురాలు పంతం పుష్పలత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు ప్రతి కుటుంబానికి చేరే విధంగా గ్రామ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వివో ఏ) లు 5000 నెలసరి వేతనంతో అర్థ ఆకలితో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తుండగా పేదరికంలో వివో ఏ లు మాత్రమే ఉన్నారని అన్నారు వివో ఎలా జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్నామని తెలిపారు ప్రభుత్వం నుండి లిఖితపూర్వకంగా హామీ లభించే వరకు సమ్మె భాట వీడే ప్రసక్తే లేదని పుష్పలత ప్రభుత్వాన్ని హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పడం చాలా సంతోషకరమని అత్యంత పేదరికంలో ఉన్న వివోఏ ల సమస్యలను ముందుగా పరిష్కరించాలని కోరారు వివో ఏ ల వేసనం 5000 లు మాత్రమే ఉండడం వలన కొన్ని పొరపాట్లు జరిగే అవకాశం ఉందని అన్నారు వివో ఏ లను ంవతీజూ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 20,000 లకు పెంచాలని కోరారు వివో ఏ లకు బీమా సౌకర్యంస= పాలసీని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క)ంవతీజూ ఎవశీ తమ సమస్యలు పరిష్కరించడానికి ముందుకు రావాలని తాము చేస్తున్న కష్టానికి వచ్చే వేత నానికి పొంతన లేకుండా ఉందని కనీస వేతనం చెల్లించి తమతో పని చేయించుకోవాలని పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు మేము తీసుకునే 5000 ల వేతనానికి కుటుంబాన్ని పోషించుకోలేక నిత్యం అప్పుల పాలు అవుతూ మానసికక్షోభ అనుభవిస్తున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో శేరి రాధిక బూర్గుల రామ తార తాళ్లపల్లి భాగ్యలక్ష్మి గుమ్మడి వెల్లి హర్షిని చిట్టన్నోజు కళ్యాణి గుండ్ల సంధ్య అనంతుల చంద్రయ్య పాల్వాయి బాలయ్య అండేశీ యాదగిరి మారిశెట్టి కళ్యాణి పాల్వాయి రాములు రాంపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ మహానాడుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలిరావాలి..

## వర్చువల్ మహానాడు కు కోదాడలో ఘనంగా ఏర్పాట్లు..

## మహానాడు కోఆర్డినేటర్లు ముత్తినేని సైదేశ్వర రావు... ఓరుగంటి ప్రభాకర్..

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 26

మునగాల:నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా వర్చువల్గా నిర్వహించబోయే తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మహానాడు కోఆర్డినేటర్లు ముత్తినేని సైదేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడ పట్టణంలో పార్టీ ముఖ్య నాయకులతో మహానాడు ఏర్పాట్లపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. నేడు, రేపు రెండు రోజులపాటు కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.పార్టీ అధినేత ఆదేశాల మేరకు నల్గొండ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల ముఖ్య నాయకులు, కార్యకర్తలను అనుసంధానం చేస్తూ ఈ వర్చువల్ మహానాడును కోదాడలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మరింత నూతన ఉత్తేజంతో ముందుకు సాగేందుకు, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణను రూపొందించేందుకు ఈ మహానాడు వేదిక కానుందని, కావున నియోజకవర్గంలోని తెదేపా అభిమానులు,కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.ఈసమావేశంలో నాయకులు భయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, బండ్లమూడి వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, పిట్టల శోభన్, బాబు, కోలా శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.




# బహిరంగ మద్యపానంపై పోలీసుల ఉక్కుపాదం

## బహిరంగంగా మద్యం సేవించడం అసాంఘిక చర్య - దీనిని చట్టం ఉపేక్షించదు.

నీలగిరి వార్త, సూర్యాపేట:

జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు నాలుగు పోలీస్ బృందాలు ఏర్పాటు చేసి సూర్యాపేట పట్టణ శివార్లలో బహిరంగ ప్రదేశాలలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి అసాంఘిక చర్యను నిర్మూలించడమే లక్ష్యంగా విస్తృతంగా సోధాలు నిర్వహించడం జరిగిందని సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు. ఈ తనిఖీల కోసం డ్రోన్ కెమెరాలు సమర్థవంతంగా ఉపయోగించాం అన్నారు. ఈ తనిఖీల్లో 10 కేసులు నమోదు చేశామని చెప్పారు. బహిరంగంగా మద్యం సేవించడం అనేది ఒక అసాంఘిక చర్య మరియు సామాజిక దురాచారం. ఇలాంటి చర్యలను సమాజం హర్షించదు, చట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల ఆ మార్గంలో వెళ్లే సామాన్యులకు, ముఖ్యంగా మహిళలకు, చిన్న పిల్లలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, దీనిని అరికట్టేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిందని సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపారు. బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకునేందుకు సూర్యాపేట పట్టణ పోలీసులు ఈరోజు కొత్త వ్యవసాయ మార్కెట్ ఏరియా, అమ్మ గార్డెన్ ఏరియా, పుల్లారెడ్డి చెరువు ఏరియా, ఈనాడు ఆఫీస్ వెనకాల, సద్దల చెరువు ఏరియా చుట్టుపక్కల ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. డ్రోన్ కెమెరాలతో సోదాలు నిర్వహించారు. ఎవరైనా బహిరంగంగా మద్యం సేవిస్తున్నారా, పేకాట లాంటి అసాంఘిక చర్యలు పాల్పడుతున్నారా అనే విషయాన్ని పర్యవేక్షించడానికి అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంచామని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము. నేరం రుజువైతే జైలు శిక్షలు కూడా తప్పవు" అని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజలు, ముఖ్యంగా యువత ఈ విషయాన్ని గమనించి పోలీసులకు మరియు సమాజానికి సహకరించాలని కోరారు. ఇలాంటివి ఎక్కడైనా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు ఏడుకొండలు, మహేందర్ నాథ్, శివతేజ, వెంకన్న లు నాలుగు బృందాలను నడిపించారు. సిబ్బంది పాల్గొన్నారు.





# "బాల్య వివాహం - బతుకు ఆగం" పై అవగాహన

జయశంకర్ భూపాలపల్లి.మే 26,

నీలగిరి వార్త



99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక. మహిళా శిశు సంక్షేమ వారి ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాల్లో భాగంగా "బాల్య వివాహం -- బతుకు ఆగం" పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరం గ్రామంలో "బాల్య వివాహం -- బతుకు ఆగం" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగపు అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, సీడీపీఓ రాధికరెడ్డి, డీఎస్పీ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ మాట్లాడుతూ.... బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని, బాల్యవివాహ నిరోధక చట్టం-2006 ప్రకారం బాల్యవివాహాలు నిర్వహించిన వారిపై రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారి భవిష్యత్తును పెళ్లిళ్లతో అడ్డుకోవద్దని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసినట్లయితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ లేదా 100 నంబర్కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.సీడీపీఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ... పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న కిషోర్ బాలికల చిక్కిపట్టీలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం, గుడ్లు, పాలు వంటి పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని సూచించారు .బాల్యవివాహాల వల్ల బాలికల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ప్రసవ సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. బాలికల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతూ భయం, ఒత్తిడి, నిరాశ వంటి సమస్యలు కలుగుతాయని పేర్కొన్నారు. చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు రావడం వల్ల బాల్యం కోల్పోతారని, గృహహింస మరియు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు పెరుగుతాయని అన్నారు. బాల్యవివాహాల కారణంగా పేదరికం తరతరాలకు కొనసాగుతుందని, చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల పిల్లలు తమ హక్కులను కోల్పోతారని తెలిపారు. సమాజ అభివృద్ధికి కూడా ఇది ఆటంకంగా మారుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, సీడీపీఓ రాధిక రెడ్డి, డీఎస్పీ సూర్యనారాయణ, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తమాషా రెడ్డి, భరోసా ఎస్సై స్వప్నకుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్పందన, రమాదేవి, కాళేశ్వరం ఉపసర్పంచ్ సుధీర్, చైల్డ్ హెల్ప్ లైన్ సాయిరాం, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, ఏ. జ్యోతి, అధికసంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు అని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి తెలిపారు.

# నాగారం కృష్ణానగర్ కాలనీలో మున్సిపల్ డీసీ వాణి రెడ్డి పర్యటన

**నాగారం నీలగిరి వార్త**

నాగారం కాంగ్రెస్ పార్టీ నాయకుల పిలుపు మేరకు ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి నాగారం డివిజన్ పరిధిలోని టీపీఎస్ కృష్ణానగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని ఆమె దర్శించుకున్నారు. అనంతరం రాబోయే వర్షాకాలాన్ని పురస్కరించుకుని కాలనీలో చేపట్టాల్సిన అత్యవసర పనుల గురించి డివిజన్ కాంగ్రెస్ నాయకులు డిప్యూటీ కమిషనర్ వివరించారు. కాలనీలోని డ్రైనేజీ, రోడ్ల సమస్యలను డీసీ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె సానుకూలంగా స్పందించారు.?ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి, యువ నాయకులు జీవన్ రెడ్డి, టీపీఎస్ కాలనీ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, డీఈ నరేష్, ఏఈ రవి కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, రఘుపతి రెడ్డి, రామ్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# జనగణన సర్వేను వేగవంతం చేయాలి: మల్కాజిగిరి జోనల్ కమిషనర్

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

?దమ్మాయిగూడ మల్కాజిగిరి జోన్ పరిధిలో కొనసాగుతున్న జనగణన సర్వే కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ ఆర్జీకే కాలనీని సందర్శించిన ఆయన, సర్వే ప్రక్రియ సజావుగా సాగుతుందా లేదా అని ఫీల్డ్ వెరిఫికేషన్ ద్వారా తనిఖీ చేశారు. ముఖ్యంగా సర్వే సమయంలో ఇళ్లకు తాళాలు వేసి ఉండటం వల్ల వస్తున్న సమస్యలను పరిశీలించి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్వే ప్రక్రియను ముగించాలని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో కీసర సర్కిల్ డెప్యూటీ కమిషనర్ (డీసీ) వసంత, ఏఎంసీ శ్రావణ్, ఏఎంసీ గంగాన, ఎస్‌డబ్ల్యూఎం డిప్యూటీ ఈఈ సంతోష్, ఏఈ అనిల్ వర్మ తదితర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు పై బి ఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో మాదాపూర్ లో ధర్నా..

**మాదాపూర్ నీలగిరి వార్త .**

పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ మాదాపూర్ హైటెక్ సిటీ సర్కిల్‌లో బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి రాయల కార్తీక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మహా ధర్నా ను నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన చేపడుతున్న నాయకులను, కార్యకర్తలను మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మారబోయిన రవి యాదవ్, మమత , నిమ్మల రామకృష్ణ గౌడ్, సంగారెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, గోప రాజు శ్రీనివాస్ రావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజలపై పెట్రోల్ భారాన్ని మోపుతున్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది అని బీఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.




# పీసీసీ చీఫ్, రాష్ట్ర మంత్రులన కలిసిన జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు కలిసి తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, ప్రజాసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ లని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ భేటీలో నల్లా సంజీవ్ రెడ్డి , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు , చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ , వీరేందర్ గౌడ్ , శ్రీదేవి , గిరి , శశిధర్ పట్వార్, గౌస్, రేణుక , శేఖర్ ముదిరాజ్, అలీ, జహంగీర్, రాములు గౌడ్ , నరేందర్ గౌడ్ , వంశీ , శివ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక వసతుల విస్తరణ, యువత , మహిళల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న బృహత్తర కార్యక్రమాలను ప్రజలకి తెలియజేస్తూ పార్టీ నీ పటిష్టంగా తయారు చేయాలని వారు సూచించారు.





# వి వో ఏ ల కనీస వేతనం 26000 ఇవ్వాలి

## సమాన పనికి సమాన వేతనం కల్పించారు

## నవాబుపేట్ మండల ఐకెపి వివో ఏ అధ్యక్షురాలు జయమ్మ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండలంలో గత 18వ తేదీ నుండి జూన్ 2 వరకు. ఐకెపి వివోఏ ల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ధర్నా చేయడం జరుగుతుందని అధ్యక్షురాలు తెలిపారు ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఎన్నో సంవత్సరాలుగా వి ఓ ఏ లు గా పనిచేస్తున్న మాకు సరైన వేతనం లేక కుటుంబ భారంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని అదే విధంగా గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో ప్రతిపక్షంలో కాంగ్రెస్ ఉండగా అసెంబ్లీలో ప్రస్తుతం మంత్రి పదవిలో ఉన్న సీతక్క మాకు కనీస వేతనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని గల మెత్తారని తెలిపారు ప్రస్తుతం మా శాఖకు సీతక్క మంత్రి ఉండడంతో మాకు న్యాయం చేస్తారని మేము అనుకుంటున్నాము. మా డిమాండ్స్. కనీస గౌరవ వేతనం 26,000 ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, పని భారం తగ్గించాలి, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి, ప్రాజెక్టు డైరెక్టర్ నుండి ఐడి కార్డ్ ఇవ్వాలి, ట్యాబ్ సౌకర్యం కల్పించాలి, వివో ఏ ల సొంత కథలు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ధర్నా చేయడం జరుగుతుందని తెలిపారు మా డిమాండ్స్ ను ఒప్పుకునేంతవరకు జూన్ 2 వరకు ధర్నా చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి జగన్,కోశాధికారి రమాదేవి, నాగరాజు, లక్ష్మి, నిర్మల, కాలప్ప, స్వప్న, మహేందర్, ఎల్లారెడ్డి తోటి ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వనస్థలిపురంలో వైభవంగా 'కేంబ్రిడ్జ్ మాంటెస్సోరి ప్రీ స్కూల్' ప్రారంభోత్సవం

**వనస్థలిపురం నీలగిరి వార్త :**

చిన్నారుల సమగ్ర అభివృద్ధి, సృజనాత్మకత మరియు నాణ్యమైన విద్యా ప్రమాణాలే లక్ష్యంగా వనస్థలిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'కేంబ్రిడ్జ్ మాంటెస్సోరి ప్రీ స్కూల్' ఘనంగా ప్రారంభమైంది. స్థానిక ప్రముఖులు, విద్యావేత్తలు, తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, జిట్ట రాజశేఖర్ రెడ్డి మరియు రాగుల వెంకటేశ్వర రెడ్డి విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను అధికారికంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మౌనిక హరినాథ్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక ప్రపంచంలో చిన్నారులకు చిన్నతనం నుంచే బలమైన విద్యా పునాది వేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మాంటెస్సోరి మరియు కేంబ్రిడ్జ్ ఆధారిత ఆధునిక విద్యా విధానాల కలయికతో, పూర్తిగా కార్యాచరణ ఆధారిత పద్ధతిలో ఇక్కడ బోధన అందిస్తున్నట్లు తెలిపారు. కేవలం చదువే కాకుండా పిల్లల మానసిక వికాసానికి ఉపయోగపడే ప్రత్యేక మైండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. చిన్నారులకు ఎంతో అనుకూలమైన, పూర్తి సురక్షితమైన క్యాంపస్‌తో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సహాయక సిబ్బందిని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల పిల్లల కోసం ప్రత్యేక రవాణా సౌకర్యం కూడా అందుబాటులో ఉందని, ప్రస్తుతం పరిమిత సంఖ్యలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని స్పష్టం చేశారు. ఈ శుభ సందర్భంగా వనస్థలిపురం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పాఠశాలను సందర్శించి, చిన్నారుల విద్యా ప్రయాణానికి తమ ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియజేశారు.




# మట్టిమాఫియాతో కుమ్మక్కైన అధికారులనూ వదలం

## - బిజెపి జిల్లాధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త**

మట్టిమాఫియాతో కుమ్మక్కై కోట్ల అవినీతికి పాల్పడు తున్న ప్రజాప్రతినిధులతో సహా ప్రభుత్వ అధికారులను ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తేలేదని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు గొట్టిముక్కల సురేష్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కనుసన్నుల్లోనే మట్టిమాఫియా దందాను యధేచ్ఛగా కొనసాగిస్తోందని తెలిపారు. మట్టి, ఇసుక మాఫియాకు ఎమ్మెల్యే డాన్ గా వ్యవహరిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో ఎన్ని చెరువులకు పూడికతీత తవ్వకాలు, ఎంత మట్టి తవ్వడానికి, ఎలా తవ్వడాని కి అనుమతులిచ్చారో అధికారులెవరి దగ్గర సరైన సమాచారం లేదని మండిపడ్డారు. మట్టి తవ్వకాలను అసలు ఏశాఖ పర్యవేక్షిస్తుందో కూడా తెలియని అయోమయ పరిస్తితిని కలెక్టర్ సృష్టించారని ఆరోపించారు. లోకల్ వేబిల్లులతో మోసం చేస్తూ మట్టిని తరలిస్తున్న లారీల వద్ద లోకల్ వేబిల్లులు మాత్రమే ఉన్నాయని, అయినప్పటికి జిల్లా సరిహద్దులు దాటి మట్టి తరలివెళ్ళిపోతున్నదని సంజీవరెడ్డి, సురేష్ రెడ్డి స్పష్టం చేశారు. మట్టిద్వారా సమకూరే ఆదాయాన్ని గ్రామానికి 25శాతం, మండలానికి 50శాతం మిగతాది జిల్లా పరిషతుకు కేటాయించాల్సి ఉన్నా, నిధులు సంభందిత ఖాతాల్లో జమకాకుండా పక్కదారి పట్టాయని తెలిపారు. జిల్లాలో మట్టి మాఫియా రాజ్యమేళుతోందని చెరువులకు, కుంటలకు గండ్లుపెట్టి మరీ మట్టిని అక్రమంగా అమ్ముకుంటూ రైతుల కంట కన్నీటికి కారణమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప రిమితికి మించి మట్టిని తరలిస్తున్నా సంభందిత శాఖాధికారులు, పోలీసు యంత్రాంగం చూసీచూడనట్టు వ్యవహరించడం పట్ల అభ్యంతరం తెలిపారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి, ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరమణారావు ఇద్దరూ తోడుదొంగలని గతంలో మట్టి, ఇసుక అక్రమాలపై తొడలు కొట్టిన ఇద్దరూ ఇప్పుడు వాటాలు పంచుకుంటున్నార ని సంచలన వ్యాఖ్యలు చేశారు. వాటాల్లో తేడాలు రావడంతోనే ఒకరిపై ఒకరు బహిరంగంగా తిట్టుకుంటున్న రని వివరించారు. దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్టు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మట్టిని పంచుకున్నారని ఎద్దేవా చేశారు. అధికారులు సీజ్ చేసిన లారీల వివరాలను ప్రజలకు తెలిపాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షం లో రైతులు, ప్రజలకు అండగా బిజెపి భారీ ఉద్యమాలకు తెర్లేపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి కోమల్ల మహేష్, ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్, కార్యదర్శి శివంగారి సతీష్ కుమార్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, బిజెపి నేత బెజ్జంకి దిలీప్ కుమార్, రామగిరి అఖిల్, బొడ్డుపల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# జగిత్యాల ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

## ---లేదంటే ఆర్ఎం ఆఫీసును ముట్టడిస్తాం.

## --చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**చొప్పదండి ని.వ మే 26నీలగిరి వార్త**



రైతులను ఆదుకోండి అని అన్నందుకు బస్ డ్రైవర్ ని సస్పెండ్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేటు వేయడం సరికాదు డ్రైవర్ అశోక్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే రెండేళ్లు అతని కుటుంబ పోషణ బాధ్యత బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుంది అధికారంలోకి రాగానే టెంపరరీ డ్రైవర్‌గా ఉన్న అశోక్‌ను పర్మినెంట్ డ్రైవర్‌గా నియమిస్తామని తెలిపారు. జగిత్యాల ఆర్టీసీ డైవర్ అశోక్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేదంటే ఆర్ ఎం ఆఫీసును ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# దుమ్ము దెబ్బకు విలవిల ఓసి ఫోర్ దుర్గ ఓబి కంపెనీల కార్మికుల ప్రాణాలతో సింగరేణి అధికారు లు చెలగాటం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త మే : 26**

మణుగూరు సింగరేణి ఏరియాలోని ఓసి ఫోర్ ప్రైవేట్ ఓబి దుర్గ( డి ఐ ఎం పి ఎల్) కంపెనీలో అధికారుల నిర్లక్ష్యం కార్మికుల పాలిట శాపంగా మారింది. గనుల ప్రాంతంలో వారం రోజులుగా వాటర్ స్ప్రేయింగ్ నిలిపివేయడంతో కార్మికులు దుమ్ము మబ్బుల మధ్యే ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తిస్తున్నారు.

**దుమ్ము దెబ్బకు విలవిల**

ఒకవైపు 45 డిగ్రీలకు పైగా మండిపోతున్న ఎండలు. మరోవైపు కంటికి కనిపించనంత దుమ్ము. ఓబి తొలగింపు, రవాణా పనుల్లో ఉన్న కార్మికులు ముక్కుకు గుడ్డలు కట్టుకుని పనిచేస్తున్నా శ్వాస ఆడటం కష్టంగా మారింది. శ్వాస సంబంధిత సమస్యలు, కళ్ల మంటలు, తెగని దగ్గుతో కార్మికులు నరకం అనుభవిస్తున్నారు.

**మైన్స్ యాక్ట్ ను తుంగలో తొక్కిన అధికారులు...**

మైన్స్ యాక్ట్ 1952 ప్రకారం ఓపెన్ కాస్ట్ గనులలో ప్రతి గంటకు వాటర్ స్ప్రింగ్ తప్పనిసరిగా నిబంధనలు కాగితాలకే పరిమితం చేశారు. వారం రోజులుగా కార్మికులు మొత్తుకుంటున్న అధికారులు కనీసం తొంగి చూడలేదు ఫిర్యాదులను చెత్తబుట్టలో వేస్తున్నారు కార్మికులను బానిసలుగా చూస్తున్నారా...? కమిషన్ల కక్కుర్తితో ప్రవేట్ కంపెనీకి వత్తాసు పలుకుతున్నారా అని కార్మికులు నిలదీస్తున్నారు.

**కార్మిక సంఘాల మౌనం ఎందుకు?**

కార్మికుల సమస్యలపై పోరాడాల్సిన గుర్తింపు సంఘాలు సైతం నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తోంది. యాజమాన్యం విసిరే ముక్కలకు ఆశపడే కార్మికులను అమ్ముకున్నారా అనే ఆగ్రహం కార్మిక వర్గంలో పెల్లుబుకుతోంది. అధికారుల ఉదాసినత ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే వాటర్ ట్యాంకర్లతో స్ప్రేయింగ్ నిర్వహించాలి. దుమ్ము సమస్యను పూర్తిగా నివారించాలి. లేనిపక్షంలో గనుల వద్దే కుటుంబాలతో సహా నిరవధిక ఆందోళనకు దిగుతామని, పనులు స్తంభింపజేస్తామని కార్మికులు తీవ్ర స్వరంతో హెచ్చరించారు.అధికారుల నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే ఏదైనా ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యమే వహించాల్సిందే. నెత్తుటి తడి అంటే నా బొగ్గును బయటకు తరలించనివ్వం అంటూ కార్మికులు స్పష్టం చేశారు.



# పరామర్శించిన మాజీ జడ్పిటిసి.

**కమాన్ పూర్ నీలగిరి వార్త మే 26.**

రామగిరి మండలం కలుచర్ల గ్రామానికి చెందిన ఈర్ల శ్రీనివాసులు ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి మంగళవారం పరామర్శించారు. కల్వచర్ల గ్రామంలోని కురుమ పల్లెకు చెందిన ఈర్ల శ్రీనివాస్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న గంట వెంకట రమణారెడ్డి కరీంనగర్ వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బేగం పేటకు చెందిన గుండా శ్రీనివాస్ ఉన్నారు.



# జాగ్రత్తలతోనే కీళ్లు, మోకాళ్లు, నడుం నొప్పులకు దూరం

## హెల్త్‌టాక్‌లో కరీంనగర్ మెడికవర్ వైద్యుల సూచన

**కరీంనగర్ మే 26నీలగిరి వార్త**

శారీరక శ్రమ, సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పు వంటి జాగ్రత్తలతోనే కీళ్లు, మోకాళ్లు, నడుం నొప్పులను దరిచేరకుండా చేయవచ్చని మెడికవర్ వైద్యులు సూచించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం కట్టరాంపూర్‌లోని గిద్దెపెరుమాండ్ల టెంపుల్ మైదానంలో హెల్త్‌టాక్, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాకేష్, న్యూరోసర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ... వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు, ఎక్కువసేపు కూర్చొని పనిచేసేవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శరీర బరువు నియంత్రణ, కాల్షియం అధికంగా ఉండే ఆహారం, నిత్యవ్యాయామం ఎముకల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో తలకు, వెన్నెముకకు తగిలే గాయాలు అత్యంత ప్రమాదకరమని, గాయం అయిన తర్వాత వాంతులు, మూర్ఛ, అధిక తలనొప్పి, మాట్లాడడంలో ఇబ్బంది, చేతులు లేదా కాళ్లు సరిగా పనిచేయకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అనేక మంది ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం లేదా ఆర్థిక ఇబ్బందుల కారణంగా పరీక్షలు చేయించుకోలేకపోవడం జరుగుతుందని, అలాంటి వారికి ఈ తరహా ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని వైద్యులు పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మందికి పైగా రోగులకు వైద్యులు సేవలు అందించారు. రోగులకు షుగర్, బీపీ, ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందించారు. అదే విధంగా కమాన్‌రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా... బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్రాంచ్ మేనేజర్ జయప్రకాశ్, ఆపరేషన్ మేనేజర్ ఎం.రవి, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, అబ్దుల్ వకీల్, శ్రీకాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




# తాండూర్ వ్యవసాయ శాఖకు విశిష్ట సేవలు అందించిన శంకర్‌కు ఘన సత్కారం

## జైపూర్ మండలానికి బదిలీ నేపథ్యంలో శాలువాతో సన్మానం

## సేవలను కొనియాడిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు

**నీలగిరి వార్త ;తాండూర్**

తాండూర్ మండల వ్యవసాయ శాఖలో విధులు నిర్వహిస్తూ రైతులకు విశేష సేవలు అందించిన శంకర్ గారు జైపూర్ మండలానికి బదిలీ కావడంతో ఆయనకు ఘనంగా సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శంకర్ గారి సేవలను గుర్తుచేసుకుంటూ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేసిన శంకర్ గారి సేవలు మరువలేనివని నాయకులు పేర్కొన్నారు. జైపూర్ మండలంలో కూడా ఇదే విధంగా ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శుష్మ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఈసా, సిరంగి శంకర్, తాండూర్ గ్రామ సర్పంచ్ ముడిమడుగుల సురేష్, ద్వారకాపూర్ సర్పంచ్ మసాడి తిరుపతి, 3 ఇన్‌క్లైన్ సర్పంచ్ చందనాల రవి, మంతెన శివకృష్ణ, కంపెల శ్రీనివాస్, కోర్రాళ్ల శంకర్, పుల్గం శ్రీకాంత్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాదారం గ్రామంలో ఉపాధి హామీ నూతన పనుల ప్రారంభం

## జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 125 రోజుల ఉపాధి కల్పిస్తాం

## వేసవి వేళల్లో శ్రామికులు జాగ్రత్తగా పనులు చేయాలి : సర్పంచ్ కుశనపెల్లి లక్ష్మణ్

**నీలగిరి వార్త :తాండూర్**

మాదారం గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద నూతన పనులను ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుశనపెల్లి లక్ష్మణ్, ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుశనపెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 125 రోజుల ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో శ్రామికులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ పనులు నిర్వహించాలని సూచించారు. తగినంత నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అల్లావుద్దీన్, కాంగ్రెస్ నాయకులు మీసా శంకర్, కమలాకర్, సత్యనారాయణ, శంకరయ్య, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ప్రసాద్, విజయ్, మేట్ పుష్ప మరియు ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.



# దుబాయ్‌లో ఉద్యోగ అవకాశాలు - జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్

**పెద్దపల్లి ప్రతినిధి,నీలగిరి వార్త**



తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (దుబాయ్)లో వివిధ ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు పెద్దపల్లి జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం తెలిపారు. ఈ రిక్రూట్‌మెంట్ ను తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న రిజిస్టర్డ్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తున్నారని, యు.ఏ.ఇలో టైల్ మేసన్స్, షట్టరింగ్ కార్పెంటర్, ఆర్‌సిసి వర్కర్, స్టీల్ ఫిక్సర్, స్కాఫోల్డర్, జనరల్ హెల్పర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు అవసర మని పేర్కొన్నారు. టెక్నికల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు సుమారు రూ. 37,800 జీతంతో పాటు ఫుడ్ అలవెన్స్, అటెండెన్స్ బోనస్ కల్పించబడుతుందన్నారు. జనరల్ హెల్పర్ పోస్టులకు రూ. 31,200 జీతం అందించబడు తుందని, అభ్యర్థులకు కనీసం 1 సంవత్సరం అనుభవం ఉండాలని, ఫ్రెషర్స్ కూడా జనరల్ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలని, కంపెనీ వారే వసతి, రవాణా సదుపాయాలను కల్పిస్తారని, ప్రారంభ ఒప్పంద కాలం 2 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ రెజ్యూమేను tomcom. resume@gmail.com కు పంపాలని సూచించారు.? మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ www.tomcom.telangana.gov.in ని సందర్శించవచ్చని, 8328602231, 9440050951 , 9440051452 ఫోన్ నంబర్ల నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ పేర్కొన్నారు.

# నాగర్ కర్నూల్ రైతుల ట్రాక్టర్లు దించకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపణ

**నాగర్ కర్నూల్ జిలానీలగిరి వార్త 26**

మంత్రి ఒత్తిడితో కొల్లాపూర్‌కు చెందిన దళారుల లారీలకు ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శ స్థానిక రైతులను పక్కన పెట్టడం అన్యాయమని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆగ్రహం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వ్యాఖ్య దళారుల వ్యవస్థకు ప్రభుత్వం మద్దతు ఇస్తోందా? అని ప్రశ్నించిన మర్రి జనార్ధన్ రెడ్డి రైతుల పంటలను వెంటనే కొనుగోలు చేసి ట్రాక్టర్లు దించాలని డిమాండ్ రైతుల పట్ల వివక్ష చూపితే ఆందోళనలు తప్పవని హెచ్చరిక రైతు సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్



# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుకు నిరసనగా ఎడ్ల బండిపై సుడా కార్యాలయానికి వెళ్లిన సుడా చైర్మన్

**కరీంనగర్ మే 26నీలగిరి వార్త**

పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం వరుసగా పెంచుతున్నందుకు నిరసనగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎడ్ల బండిపై తన ఇంటి నుండి సుడా కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఇంధన ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారం మోపడం సిగ్గుచేటని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్లో పాయిజన్ ఇచ్చినట్టుగా ప్రతిరోజూ ధరలు పెంచుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఇప్పుడు భారాలు మోపుతోందని మోడీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, లేకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు



# బాల్య వివాహాలు సమాజానికి శాపం -- అవగాహన కార్యక్రమంలో అధికారుల పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త మే : 26**

99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుండి మే 30 వరకు నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా గుట్ట మల్లారం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం "బాల్య వివాహాలు – బతుకు ఆగం" అనే అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రాజెక్ట్ అధికారి జయలక్ష్మి మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.సూపర్వైజర్లు హైమావతి, పద్మ, భద్రమ్మ, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, యశోద, వెంకటరమణ బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, చదువుకు దూరమవడం, ఆర్థిక ఇబ్బందులు వంటి అనర్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమరం మధుకిరణ్, గ్రామస్తులు, తల్లులు, కిషోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనపై గ్రామస్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు అంగన్‌వాడీ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.గమనిక: బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 ఏళ్లలోపు వివాహం చేయడం నేరం. అటువంటి వివాహాల సమాచారం ఉంటే చైల్డ్ లైన్ 1098కు ఫిర్యాదు చేయవచ్చు.



# జాగ్రత్తలతోనే కీళ్లు, మోకాళ్లు, నడుం నొప్పులకు దూరం.

## - హెల్త్‌టాక్‌లో కరీంనగర్ మెడికవర్ వైద్యుల సూచన

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**

శారీరక శ్రమ, సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పు వంటి జాగ్రత్తలతోనే కీళు ్లు, మోకాళ్లు, నడుం నొప్పులను దరిచేరకుండా చేయవచ్చని మెడికవర్ వైద్యులు సూచించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం కట్టరాంపూర్‌లోని గిద్దెపెరుమాండ్ల టెంపుల్ మైదానంలో హెల్త్‌టాక్, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాకేష్, న్యూరోసర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ... వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు, ఎక్కువసేపు కూర్చొని పనిచేసేవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శరీర బరువు నియంత్రణ, కాల్షియం అధికంగా ఉండే ఆహారం, నిత్యవ్యాయామం ఎముకల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో తలకు, వెన్నెముకకు తగిలే గాయాలు అత్యంత ప్రమాదకరమని, గాయం అయిన తర్వాత వాంతులు, మూర్ఛ, అధిక తలనొప్పి, మాట్లాడడంలో ఇబ్బంది, చేతులు లేదా కాళ్లు సరిగా పనిచేయకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అనేక మంది ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం లేదా ఆర్థిక ఇబ్బందుల కారణంగా పరీక్షలు చేయించుకోలేకపోవడం జరుగుతుందని, అలాంటి వారికి ఈ తరహా ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని వైద్యులు పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మందికి పైగా రోగులకు వైద్యులు సేవలు అందించారు. రోగులకు షుగర్, బీపీ, ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందించారు. అదే విధంగా కమాన్‌రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా... బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్రాంచ్ మేనేజర్ జయప్రకాశ్, ఆపరేషన్ మేనేజర్ ఎం.రవి, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, అబ్దుల్ వకీల్, శ్రీకాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




# కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ..

**కోటగిరి, మే 26, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండలంలోని దేవునిగుట్ట తండా గ్రామంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోటగిరి మండల కేంద్రంలోని దేవుని గుట్ట తండా ఏముల నవీన్ మాట్లాడుతూ కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతలో కిడ్రా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెరగడానికి క్రీడలు దోహదపడతాయని ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ బృందం,సీతారాం నాయక్, ఏముల నవీన్, పత్తి సతీష్ కప్ప సాయిలు హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా గాంధీ పథకం బిఓఏ లకు కనీస వేతన ఇవ్వాలని నేరావధిక సమ్మె నిర్వహిస్తున్నారు.

**కోటగిరి, మే 26, నీలగిరి వార్తా ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలోని ఇంద్ర గాంధీ పథకం సిబ్బంది గ్రామీణ స్థాయిలో పనిచేసే వివో ఏ లకు కనీస వేతనం ఇవ్వాలని చేస్తూ వారి డిమాండ్లను తెలియజేస్తూ తాసిల్దార్ కార్యాలయం మొదట ధర్నా నిర్వహిస్తున్నారు. వారి డిమాండ్లు 1..వివో ఏ లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి,2.. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్‌ఆర్ పాలసీ వర్తింప చేయాలి , 3..అర్హులైన వివో ఏల్లకు సీసీలుగా పదోన్నతి కల్పించాలి,4.. వివో ఏ లకు సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షల వరకు కల్పించాలి,5. ట్యాబ్ మరియు నెట్ సౌకర్యం కల్పించాలి,6. 58 జీవోను సవరించాలి, ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి నెరవేర్చెంతవరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల వివో ఏ సంఘం అధ్యక్షులు సాయిలు, ఉపాధ్యక్షుడు శోభ, కార్యదర్శి రాజు, కోశాధికారి రమేష్, సహాయ కార్యదర్శి శిరీష, వివిధ గ్రామాల ఐకెపి గ్రామ సంఘం సహాయకులు పాల్గొన్నారు.




# తక్కువ ఖర్చు. నాణ్యమైన భోజనం..

## వేములవాడలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి: ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ సందర్శనలో మున్సిపల్ చైర్మన్‌కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం: పుల్కం రాజుమహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు ఏర్పాటు చేసిన మెప్మా క్యాంటీన్ క్యాటరింగ్ కేంద్రాన్ని రాజరాజేశ్వరి దేవి మహిళా స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇలాంటి క్యాంటీన్ల ఏర్పాటుకు పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.క్యాంటీన్ ప్రారంభోత్సవం అనంతరం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్యాంటిన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంటీన్‌లో స్వయంగా భోజనాన్ని స్వీకరించి, రుచిని మరియు నాణ్యతను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వేములవాడ ప్రభుత్వాసుపత్రికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే పేద రోగులతో పాటు, వారి సహాయకులకు, అలాగే దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఈ క్యాంటీన్ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు. చాలా తక్కువ ఖర్చుతోనే అందరికీ నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారం ఇక్కడ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. దీనివల్ల ఒకవైపు ప్రజలకు తక్కువ ధరకే భోజన వసతి దొరకడమే కాకుండా, మరోవైపు స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చక్కటి ఉపాధి లభించి వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ క్యాంటీన్‌ను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు స్థానిక వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మెప్మా అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# తాండ్యాల అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహము బతుకు ఆగం కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## ముఖ్య అతిథిలుగా సర్పంచ్ ఉప సర్పంచ్ అధికారులు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల లో భాగంగా తాండ్యాల గ్రామంలో వంటలపై మరియు జంక్ ఫుడ్ తినవద్దని ఆహార పదార్థాలను తినాలని మరియు ఫోక్స్ చట్టం గురించి అవగాహన కల్పించడం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లో కథలాపూర్ మండలంలోని తాండ్యాల భూషణరావుపేట గ్రామంలో కథలాపూర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో బాల్య వివాహము బతుకు ఆగం కార్యక్రమం నిర్వహించి బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అబ్బాయికి 18 సంవత్సరాలు అమ్మాయికి 21 సంవత్సరాలు నిడకుండా పెళ్ళి చేయకూడదు,18 సంవత్సరాలు నిండని అమ్మాయిని ఏ పురుషుడైన పెళ్ళి చేసుకుంటే లక్ష రూపాయలు జరిమానా లేదా 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ,పెళ్ళి కి వచ్చానా అతిథులు పెళ్ళి చేసిన పంతులు గారి మీద చట్ట పరమైన చర్యలు తీసుకో బడును అని అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహం జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ నేం 1098 కి తెలియజేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో తాండ్యాల గ్రామ సర్పంచ్ జంగ శివాని ఉప సర్పంచ్ అల్లూరి జనార్ధన్ గ్రామ కార్యదర్శి గుండేటి రవీందర్ అంగన్వాడీ టీచర్స్ ఏం వనిత,వరలక్ష్మి, రమ, స్వరూప రాణి, ఆశ వర్కర్ లత తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.









# ఈనెల 31న తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సు విజయవంతం చేయండి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

తెలంగాణ ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వీ యెల్ల పోశెట్టి గాయకులు మాట్లాడుతూ తేదీ:31-5-2026 ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా " చీమ శ్రీనివాస్ రావు అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ నందు రాష్ట్ర సదస్సుకు ఉద్యమకారులు కళాకారులు కళాకారిని మనులు సాహితీవేత్తలు కవులు రచయితలు కళాకారులు అందరూ పాల్గొనాలని కోరారు అలాగే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించినందుకు ప్రభుత్వం కేకే కమిటీని ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషకరమని తెలియజేశారు ముందుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ రవాణా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రభుత్వ సలహాదారులు కేశవరావు కి కేకే కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ కి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ గారికి రాములు నాయక్ మాజీ ఎమ్మెల్సీ కి ఇతర నాయకులందరికీ కళాకారుల రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు కళాభివందనాలు తెలియజేస్తూ ఈనెల 31న జరిగే రాష్ట్ర సదస్సుకు ఉద్యమకారులు కళాకారుల విభాగం వివిధ జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు కోఆర్డినేటర్లు వివిధ మండలాల అధ్యక్షులు కన్వీనర్లు కో కన్వీనర్లు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో ఉద్యమ కారుల రాష్ట్ర నాయకులు బొజ్జ కనకయ్య కళాకారుల విభాగం న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్ ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ వెన్నమల్ల వెంకటేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షుడు వారాల దేవయ్య జిల్లా కళాకారుల విభాగం ఉపాధ్యక్షుడు కనపర్తి హన్మండ్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ జిల్లా కోశాధికారి బుర్రి శంకరయ్య తదితర కళాకారులు పాల్గొన్నారు







# ఐకేపీ, వీఓఏల సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు సంఘీభావం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు సంపూర్ణ సంఘీభావం



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఐకేపీ, వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. మంగళవారం వేములవాడ రూరల్, అర్బన్ మండలాల పరిధిలో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఐకేపీ, వీఓఏలు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతూ కాలం వెల్లదీస్తున్నారని కడారి రాములు ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోగా, రోజురోజుకూ పనిభారం మాత్రం విపరీతంగా పెరుగుతోందని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వీఓఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఆకాల వర్షం కు నష్టపోయిన వారికి న్యాయం చేయాలి. కాంగ్రెస్ పాలేరు డివిజన్ నాయకులు రావెల్ల కృష్ణారావు.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మే 26.**

నేలకొండపల్లి మండలం ఆకాల వర్షం కు దెబ్బతిన్నందుకు బాధితులకు నష్టపరిహారం అందించాలని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు కోరారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఆకాల వర్షం కు దెబ్బతిన్న ఇళ్ల ను పరిశీలించారు. మంగాపురంతండా లో రైస్ మిల్లు ను సందర్శించారు. నష్టం ను పరిశీలించారు. బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రకృతి వలన అనేక మంది తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఒక్క రైస్ మిల్లులో దాదాపు రూ. 10 లక్షల కు పైగా నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే చేసి బాధితులకు నష్టపరిహారం అందించాలని కోరారు. అదే విధంగా నాచేపల్లి, బైరవునిపల్లి, మంగాపురంతండా లో ఆకాల వర్షం కు నష్టపోయిన వారిని ఆదుకోవాలని కోరారు. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితుల వివరాలు నమోదు చేయించాలని సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి బాధితులకు అండగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.





## గ్రామదీపికల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మే 26....**

నేలకొండపల్లి మండలం లో గ్రామదీపికల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి డిమాండ్ చేశారు.
మండల కేంద్రంలో గ్రామదీపికలు నిరవదిక సమ్మె లో భాగంగా మంగళవారం దీక్ష శిభిరం ను సందర్శించారు. సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...గ్రామ దీపికల సమస్యల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఏ ఒక్క వర్గం కు న్యాయం చేయటం లేదన్నారు. వారి న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించే వరకు వారు చేస్తున్న ఆందోళన లకు తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీరు మార్చుకుని 'వెంటనే వారి డిమాండ్ల ను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూరయ్య, మాదాసు ఆదాం, టీడీపీ నాయకులు గోగినేని వెంకట సీతారాంబాబు, సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి, పగిడికత్తుల నాగేశ్వరరావు పలువురు గ్రామదీపికలు పాల్గొన్నారు.




## మంగాపురం లో క్షుద్రపూజలు....!

### చేతబడి చేశారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మే 26...**



నేలకొండపల్లి మండలం లో అర్ధరాత్రి పసుపు, కుంకమ్మ.. నిమ్మకాయలు... నాటు కోడి...ఎర్రటి అన్నం ముద్దలు..ఇంట్లో నుంచి తాంత్రిక పూజలు...తమ కు చేతబడి చేశారని బాధితులు స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా లో తేజావత్ కళ్యాణి-గిరి దంపతులకు గ్రామంలో ఓ మహిళ చేతబడి చేయించిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి ముందు మంత్రించిన నిమ్మకాయలు, పసుపు, కుంకమ, నల్లకోడి తో ఓ తాంత్రికుడు క్షుద్ర పూజలు చేశారు. గ్రామానికి చెందిన ఓ మహిళ కూసుమంచి మండలం లోని ఓ తాంత్రికుడు కు తమ . ఫోటోలు, మా వివరాలు అందించి వారికి చేతబడి 'చేయాలని... తాంత్రికుడు కు రూ.20 వేలు ను అందించినట్లు సమాచారం. ఈ మేరకు ఇటీవల తాంత్రికుడు పూజలు వినిపిస్తుండటంతో భయమేస్తోందని... తాంత్రికుడు చేతబడి విషయం ను వారి కి అనుకూలమైన, వారితో సన్నిహితంగా ఉన్న వ్యక్తి తమకు వివరాలు అందించారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. క్షుద్ర పూజల పై సమగ్ర విచారణ చేసి తమకు న్యాయం చేయాలని, తేజావత్ కళ్యాణి దంపతులు స్థానిక పోలీస్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు.

## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన. పరకాల రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం సంగెం మండలం ఆశాలపల్లి గ్రామంలో మహిళా శక్తి వారోత్సవాల సందర్భంగా ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇటువంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలతో కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభినందించారు.



## మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్ కర్రే స్వామి నీ.

### మర్యాదపూర్వకంగా కలిసిన 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్లి రవి, డివిజన్ నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు నెలకొనడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని మిల్స్ కాలనీ సీఐ కర్రే స్వామి అన్నారు ఇటీవల మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కు నూతనంగా సిఐగా కర్రే స్వామిని 40 వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినారు తమ తమ ప్రాంతాలలో అల్లర్లు జరిగిన అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా సంచరించిన వెంటనే పోలీస్ శాఖకు తెలియపరచాలని సిఐ కర్రే స్వామి అన్నారు బొకే ఇచ్చిన వారిలో 40 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వనం కుమార్, మరుపల్ల గౌతం,పోలేపాక రాజన్ బాబు, కుండే రాజు, టం టం నరసింహ, అన్న శ్రీనివాస్, బొల్లం యాకయ్య, నరిగే సదానందం, దాసరి రాజు లు ఉన్నారు.




## వేములవాడ సిరిసిల్ల డివిజన్ ఆత్మ కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజశ్రీ గార్డెన్స్ లో వేములవాడ సిరిసిల్ల డివిజన్ ఆత్మ కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ఇచ్చట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లా వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్లు డైరెక్టర్లు మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు వ్యవసాయ శాఖ అధికారులు కాంగ్రెస్ సర్పంచులు ఉప సర్పంచ్ లు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు










# ప్రభుత్వ భూమిపై అక్రమ కబ్జాలు.. హైకోర్టుకు వెళ్తాం!

### అక్రమ నిర్మాణాలు వెంటనే నిలిపివేయాలి - కలెక్టర్‌కు ఫిర్యాదు

### 33 మంది కబ్జాదారులుగా గుర్తింపు.. రెవెన్యూ నోటీసుల డిమాండ్

### చర్యలు లేకపోతే మండమస్ పిటిషన్ దాఖలు చేస్తాం

### కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాపై ఆర్టీఐ ఫోరం ఆగ్రహం

మండల కేంద్రమైన పెద్దకడబూరు, గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 262/)ప్రభుత్వ భూమిపై ఉన్న అక్రమ కబ్జాదారులకు రెవెన్యూ నోటీసులు జారీ చేసి స్థలములు ఖాళీ చేయించాలని ఈ స్థలం నందు జరుగు అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న కార్తికేయ డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ క్లీనిక్ నందు ఈ విషయంపై జిల్లా కలెక్టర్, కుఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం రెవెన్యూ పరిధి నందు, సర్వేనెంబర్ 262 /3 లో 3.38 ప్రభుత్వ స్మశాన ఓపెన్ సైట్ భూమిగా రికార్డులో నమోదయి ఉందని, ఈ భూమి గ్రామ ప్రజలు ఉపయోగించుకునే అత్యంత ప్రభుత్వ ప్రజా ప్రయోజన భూమి కానీ,ఇటీవల కాలంలో కొందరు వ్యక్తులు ఫేక్ పట్టాలు పొంది చట్ట విరుద్ధంగా,కబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వ భూమిపై ఈ విధమైన అక్రమ కబ్జాలు జరగడం ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ చట్టం 1905 మరియు సంబంధిత రెవెన్యూ నిబంధనలకు వ్యతిరేకం, ఈ విషయంపై పలుమార్లు పి.జి.ఆర్.. ఎస్. నందు ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని చర్యలు ఏమి తీసుకొనలేదని ఆయన పేర్కొన్నారు. మరొకసారి 9. 3. 2026,తేదీనలో ఫిర్యాదు చేయడం జరిగింది, గ్రీవెన్స్ నెంబర్ 20 26 0 3 0 9 27 81




ఫిర్యాదు మేరకు గ్రామ సర్వేర్ గారు,సర్వే నిర్వహించి హద్దులు గుర్తించి ఇందులో 33 మందిని ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ దారులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. అయితే ఈ కబ్జాదారులకు రెవెన్యూ నోటీసులు ఇచ్చి వారి దగ్గర ఉన్న ఫేక్ పట్టాలు రద్దు పరచి కబ్జాదారులను స్థలం నుండి ఖాళీ చేయించాల్సిందిగా ఆయన కలెక్టర్ కు,విన్నవించుకున్నాడు .అంతేకాకుండా సదరి ప్రభుత్వ స్థలములో ప్రస్తుతం ఎలాంటి అనుమతులు లేకుండ్రావీ, చీా 430 కలిగిన వ్యక్తి శాశ్వత నిర్మాణాలను వేగంగా చేపడుతున్నారు. ఈ ప్రభుత్వ భూమి కోట్ల రూపాయలు విలువ చేస్తుంది భవిష్యత్తులో ప్రజా అవసరాలకు లేదా ప్రభుత్వ కార్యాలయాల, నిర్మాణాలకు ఎంతో ఉపయోగపడుతుంది ఇలాంటి విలువైన భూమి అక్రమార్కుల చేతుల్లోకి వెళితే ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ వారి ఈ విషయమే తక్షణమే స్పందించి సంబంధిత రెవెన్యూ అధికారులను తహశీల్దార్ /ఆర్డీఓఆదేశించి సదరి స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని కోరుతున్నాను అలాగే అక్రమ కబ్జాదారులకు తక్షణమే రెవెన్యూ నోటీసులు జారీ చేసి సదరు ప్రభుత్వ స్థలాన్ని పూర్తిగా ఖాళీ చేయించి ప్రభుత్వ స్వాధీనంలోనికి తీసుకోవాలని విన్నవిస్తున్నాను. వారం రోజుల్లో అధికారులు చర్యలు చేపట్టకపోతే హైకోర్టును ఆశ్రయించి మండమాస్ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు ఆయన హెచ్చరించాడు

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే మా బాధ్యత.





## ఓటర్ల జాబితానే ఎన్నికల్లో గెలుపుకు తొలి అడుగు.

## రాష్ట్రంలో ఓట్ల తొలగింపుల పరిస్థితి రాకుండా అప్రమత్తంగా ఉండాలి.

## బీఎల్ఏలు, బీఎల్ఓలతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలి.

## కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులపై ప్రత్యేక నిఘా అవసరం.

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన భూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) అవగాహన సదస్సులో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి ల తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. డాక్టర్ కడియం కావ్య రూపొందించిన "భూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్" ను ఆవిష్కరించి, బీఎల్ఏలకు, డివిజన్ ఇంచార్జ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి ఓటరుతో ప్రత్యక్ష సంబంధాలు పెంపొందించుకుంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో బీఎల్ఏలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రక్రియ పేరుతో ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న మార్పులను గమనించాలని, రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి బీఎల్ఏ వద్ద తాజా ఓటర్ల జాబితా ఉండాలని, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, అనుమానాస్పద ఓట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బీఎల్ఏలు, బీఎల్ఓలతో కలిసి వచ్చే మూడు నెలలు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, ఓటర్ల జాబితానే ఎన్నికల్లో గెలుపుకు తొలి అడుగు అని పేర్కొన్నారు. "మన ఓటును మనమే కాపాడుకోవాలని, ప్రతి బీఎల్ఏ ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలి" అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏ లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం.

## మహిళలల ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది.

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మంగళవారం సంగెం మండలం కాపులకానిపర్తి గ్రామంలో మహిళా శక్తి వారోత్సవాల సందర్భంగా కాపుల కానపర్తి, ఆశాలపల్లి, కాట్రపల్లి, వెంకటాపురం గ్రామాలలో నిర్మించనున్న మహిళా సమైక్య భవనం నకు జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి,2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నిన్న హైదరాబాద్ సచివాలయం నుండి ఎనిమిదివేల స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ప్రతి గ్రామంలో సమావేశాలకు మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్కు అనుగుణంగా ఆధునిక వసతులతో ఇందిరా గాంధీ స్త్రీ శక్తి భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ తరహాలో మహిళా శక్తి సూపర్ బజార్లు ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. మహిళా సంఘాలకు రైస్ మిల్లులు ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కొరకు ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల వంటి విప్లవాత్మక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల కోసం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పరకాల ఇందిరా మహిళ డైరీని ఏర్పాటు చేస్తున్నాము అన్నారు.



## అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మంగళవారం సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామంలో మహిళా శక్తి వారోత్సవాల సందర్భంగా అంగన్వాడి భవనాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, బాలల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల విద్యాభివృద్ధికి, గర్భిణీలు మరియు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో కీలకమని తెలిపారు. ప్రీ ప్రైమరీ స్కూల్ లు ఏర్పాటు చేయబోతున్నామని, డైట్ చార్జెస్ పెంపు, అత్యాధునిక విద్యా ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పిల్లలకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు అందించే దిశగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.




## మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బాడుగుల సుమతి ను మర్యాదపూర్వకంగా కల్సిన.

### వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మంగళవారం ఇటీవల మల్కాజగిరి పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన బాడుగుల సునీతను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.



# మునీర్ అన్న యదిలో

## సీనియర్ జర్నలిస్ట్ స్వర్గీయ మునీర్ ప్రథమ వర్థంతి సందర్భంగా మునీర్ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ నాటి జ్ఞాపకాలను నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ తో పంచుకున్నారు మునీర్ సహచరులు, సోదర సామానులు లెక్కల విజయ్, అబ్బాస్..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి



: సింగరేణి గుండెలోకి చూడు రాజన్న, మండుతున్న కొలిమి మల్లన్న. ఎండ వనాలను మంచు తుఫానులను లెక్క చేయకుండా ప్రకృతి విరుద్ధంగా భూమి తల్లి వాడిలో శ్రమిస్తున్న బండ కింద బ్రతుకులు సాధించుకున్న భద్రత, బరోసా గురించి యది చేసుకుందాం భూమన్న. దేశానికి వెలుగులు పంచేందుకు బొగ్గు భాయ్ మీద మైసమ్మ తల్లి సాక్షిగా బండ కింద బతుకుల కోసం కొవ్వొత్తిల తను కరిగిపోతూ, కాలిపోతూ వెలుగులు పంచిన కార్మిక కాగడా మునీర్ ఆరాట పోరాటాలు, త్యాగాలను స్మరించుకుందాం సమ్మన్న అంటూ లెక్కల విజయ్, అబ్బాస్ నీలగిరి వార్త ప్రతినిధితో చెప్పడం ప్రారంభించారు. మా నాన్న సింగరేణిలో కొలువు కారణంగా మందమర్రిలో నివసిస్తూ ఉండే వాళ్ళం. నేను పాఠశాల విద్య చదువుతున్న రోజుల్లో 1978 సంవత్సరంలో మందమర్రిలో భూస్వాములు, వారి గుండాలు అనేక రకాలుగా కార్మికులను వారి కుటుంబాలను వేధించే వాళ్లు వారి అరాచకాలకు అంతు లేకుండా ఉండేది. మందమర్రి ఇప్పటి సింగరేణి ఉద్యానవనం ఎదురుగా మూతపడిన కేకే 1 గని, వర్క్ షాప్, ఏరియా స్టోర్స్, సి.ఎస్.పి అన్ని దారానికి అల్లిన పూల దండలుల ఉండేవి. అక్కడ బొగ్గు లోడింగ్ కంటా ఉండేది. అక్కడ లారీలు లోడింగ్, అన్లోడింగ్ పనులు చేసే అసంఘటిత కార్మికుల నుండి రోజు మాముళ్లు వసూళ్లు చేస్తూ శ్రమ దోపిడీకి పాల్పాడేవారు భూస్వామి పెంచి పోషించే గుండాలు. భూస్వామి అంటే అందరు అనుకుంటారు ఓ గ్రామం లేదా ఊరుకు మాత్రమే పరిమితం అని కానీ అలాంటి మామూలు భూస్వామి కాదు 1940 దశకంలో పుచ్చలపల్లి సుందరయ్య చెప్పిన లెక్కల ప్రకారం ప్రస్తుత మంచిర్యాల, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి మహారాష్ట్ర చంద్రాపూర్ వరకు వేలాది ఎకరాల భూమిని గిరిజనుల నుండి లాక్కున్న భూస్వామి. తనకున్న సినిమా హాల్ లో అనేక నంది మహిళాల పై అత్యాచారాలు చెయ్యడం, సినిమా సమావేశం చూసి నవ్విన యువకుల పై దాడులు చేయడం. సినిమా హాల్ కు సమీపంగా భూస్వామి సారాయి దుకాణాలు వద్దకు బొగ్గు బావిలో శ్రమించి వచ్చిన కార్మికులు సారా తాగుతున్న వారి పై గుండాలు దౌర్జన్యం చేస్తూ అనేక దూర్మర్గాలకు పాల్పడేవారు. ఓసారి ఉదయం సినిమా చూసి వెళ్ళిన దంపతులు మధ్యాహ్నం భర్త డ్యూటీకి వెళ్ళిన సమయంలో ఒంటరిగా ఉన్న గృహిణి పై పదిమందికి పై గుండాలు అత్యాచారం చేసి చంపారు అలా భార్య పై జరిగిన అఘాయిత్యానికి భర్త పిచ్చివాడు అయి ఎక్కడికో వెళ్లిపోయాడు ఇలాంటి ఘటనలు చాలా ఉన్నాయి. అప్పుడున్న ఫ్యూడల్ పరిస్థితిలో యువకుడిగా ఉన్న మునీర్ అన్న ఆధ్వర్యంలో తన మిత్రులతో కలసి భూస్వామికి అలాగే గుండాలకు వ్యతిరేకంగా యువకులను, కార్మికులను అందరిని ఏకం చేస్తూ భూస్వామి, గుండాలకు వ్యతిరేకంగా పోరాటం చేసేవారు. ఓ సందర్భంలో సి.ఎస్.పి ఎదురుగా కాంటా దగ్గర ఉద్యమం చేస్తున్న అబ్రహం సార్ మునీర్ అన్న మరియు యువకులపై, కార్మికులపై భూస్వామి గుండాలు దాడి చేసి అబ్రహం సార్ ను చంపే ప్రయత్నం చేస్తుండగా మునీర్ అన్న ఆ గుండాలను ఎదుర్కొని అబ్రహం సార్ని కాపాడుకోవడం జరిగింది. తదనంతరం భూస్వామి గుండాలకు వ్యతిరేకంగా, మునీర్ అన్న ఆధ్వర్యంలో యువకులు, కార్మికులు భూస్వామి సినిమా హాల్ పైన సారా భట్టి ల పైన గుండాల పైన దాడులు చేయడం జరిగింది. మందమర్రి నుండి కొత్తగూడెం వరకు మొత్తం సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ బంద్ చేసి కార్మికులు సమ్మెచేసి పెద్ద పోరాటం చేశారు. అ సందర్భంలో కార్మికుల పై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు చనిపోగా అనేక మంది కాల్పులకు గాయపడడం జరిగింది. మునీర్ చేసిన అనేక పోరాటాలు ఉద్యమాలు, ప్రాథమిక విద్యార్థి దశ నుండి చుసిన నేను మునీర్ అన్న మీద అభిమానంతో అయిన నా పట్ల చూపిన ఆధరణతో ఆయనతో ప్రయాణం చేయడం జరిగింది. ఆ ప్రయాణంలో అన్నతో నేను, నా సహచర మిత్రులు, విద్యార్థులు, యువజనులు అయన ఎంచుకున్న మార్గం ద్వారా నడవడం మందమర్రిలో కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా బలహీనపరుస్తున్న సారా బట్టీలు ఎత్తివేయాలని మహోద్యమం చేయడం అందులో మహిళా సంఘం నాయకురాళ్లు మణెమ్మ, మహాలక్ష్మి అమ్మ మహిళలతో పాటు నా మిత్రుడు అబ్బాస్ ఆ పోరాటంలో పాల్గొనడం జరిగింది. మునీర్ పిలుపు మేరకు విద్యార్థులుగా మేము శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యార్థులకు పుస్తకాలు అందియ్యాలని, పాఠశాలలో ఉపాధ్యాయులు ఉండాలని, అన్ని పాఠశాలలో బెంచీలు, బాత్రూములు, మంచినీరు కల్పించాలని పోరాటాలు చేసిన సమయంలో మమ్ములను అరెస్టులు చేసిన సందర్భంగా మేము అరెస్ట్ లైనా సందర్భంలో విషయం తెలుసుకొని వెంటనే మేము ఉన్న పోలీస్ స్టేషన్ కు వచ్చి వారితో వాదించి అదే స్టేషన్ లో భోజనం పెట్టించి మమ్ములను విడిపించేవారు మునీర్. మందమర్రి రైల్వే స్టేషన్ లో అన్ని ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ బండ్లు ఆపాలని రైలు రోకో నిర్వహించే వారు మునీర్ అందులో మేము ఆయనతో సహచరులు, అనుచరులుగా ఉండి పాల్గొనడం జరిగింది. అనేక కార్మిక వ్యతిరేక కార్యకలాపాలకు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు గాను భూస్వామి రావు హత్య జరిగింది ఆ కేసు మునీర్ అన్న పై మోపి ఆయనను జైలు పాలు చేయడానికి జైలుకు పంపించడం జరిగింది. ఆ సమయంలో ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపించిన తరువాత ఆయన పేరోలు బెయిల్ పై విడుదలయి వచ్చిన తర్వాత మేము ఎప్పటికప్పుడు ఆయన వెంటే ఉండి భూస్వామి గుండాలను చూస్తూ ఆయనకు తెలియకుండానే కాపలా కాస్తూ వెన్నంటే ఉండేవాళ్ళం. ఎన్నో సార్లు అయన పై హత్యాయత్నం చేద్దామని చూసిన భూస్వామ్య గుండాలకు ఎదురు దెబ్బలా నేను నా సహచర మిత్రులు అబ్బాస్ మరియు చాలామంది యువకులం ఉండే వాళ్ళం మరో కొనసాగింపు కథనంతో మీ నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్...

# 22 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ విలీన గ్రామం శాత్రాజ్ పల్లి ఉన్నత పాఠశాల లో 2003–2004 సంవత్సరం లో 10 వ, తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వాహిశీచారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు ఒకచోట చేరి, పాత జ్ఞాపకాలను నేమరువేసుకుంటూ ఒకరికొకరు యోగ క్షేమాలు తెలుసుకొని గతంలో గడిపిన ఆనందకరమైన మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి ఆటలు, పాటలు నృత్యాలతో ఆరోజంతా ఉల్లాసంగా గడిపారు.ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగినపుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, దయానంద్, వెంకటగిరి, రేగుల శ్రీనివాస్ విద్యార్థులు కమలాకర్, చందనం శ్రీనివాస్,శ్రావన్, కార్తీక్ గణేష్ శ్రీలత నజీమా లావణ్య,స్వప్న, నాగజ్యోతి పాల్గొన్నారు.



# అనుపురం గ్రామంలో బాల్య వివాహం బతుకు ఆగం కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

అనుపురం సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల బాగంగారాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం గ్రామంలో బాల్య వివాహం బతుకు ఆగం కార్యక్రమం నిర్వహించారు ఐసిడిఎస్ సూపర్వైజర్ శశి కిరణ్మయి సర్పంచ్ షేర్ల రాజేశ్వరి పాల్గొన్నారు ఇచట గ్రామ ప్రజలకు బాల్య వివాహాలకు ప్రోత్సహించవద్దని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతాయని అని తెలిసిన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి తెలియజేయాలి అని తెలిపారు బాలికలకి 18 బాలురకు 21 వయస్సు మాత్రమే వివాహం చేసుకోవాలి అని తెలిపారు ఇచట ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్లు కే ఉజ్వల టి విమల ఆశ వర్కర్ తల్లులు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.





# ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సంగీత బదిలీ

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి మే 26:

ఇండియన్ బ్యాంక్ బర్కత్ పుర బ్రాంచ్ చీఫ్ మేనేజర్ గా దాదాపు రెండున్నర సంవత్సరాలుగా పనిచేసి బ్యాంక్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన జె.సంగీత న్యూ నల్లకుంట బ్రాంచ్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బర్కత్ పుర బ్రాంచ్ లో నూతనంగా చీఫ్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం. అశోక్ కుమార్ కు స్వాగతం ఫలికారు. జె.సంగీతకు బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది, బ్యాంక్ వినియోగదారులు ఘనంగా విడ్కోలు పలికారు. సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్, బ్యాంక్ సీనియర్ కస్టమర్ ఎన్. శరత్ శ్యామ్ ఆధ్వర్యంలో జె.సంగీతకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. బ్యాంక్ అభివృద్ధి కోసం అమె అందించిన సేవలను పలువురు ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో ఎ.సందీప్, పి.చైతన్య, పి.అభిలాష్, బి.స్వాతి, టి.రెడ్డప్ప రెడ్డి, ఎన్. కోటేశ్వర్ రెడ్డి, ఎన్. శరత్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది

## వేములవాడ పట్టణంలో రైతు విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్సిరిసిల్ల,వేములవాడ డివిజన్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆత్మ కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న విప్

రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. మంగళవారం వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు..వేములవాడలోని రాజశ్రీ గార్డెన్స్లో వేములవాడ సిరిసిల్ల డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..అనంతరం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సిద్ధోగంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. తదుపరి ఇటీవల వేములవాడ పట్టణానికి చెందిన ఆకుల నరేష్ ప్రమాదవశాత్తు కేదార్నాథ్ లో మరణించిగ విప్ వారి భౌతికయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..రైతులకు నూతన పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయం, నాణ్యమైన విత్తనం, పంటలలో సలహాలు సూచనలు ఇస్తూ శాస్త్రవేత్తలు నిరంతరం రైతు క్షేమం కోసం పాటుపడాలని కోరారు.వేములవాడ ప్రాంత రైతాంగానికి ఎంతో ఉపయోగపడే రైతు విజ్ఞాన కేంద్రాన్ని మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, భూసార పరీక్షలు, సాంకేతిక సలహాలు ఒకే చోట అందేలా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.రైతు విజ్ఞాన కేంద్రం కోసం 40 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. జిల్లాకు ఒకటే కేంద్రం మంజూరు కాగా అది వేములవాడకు రావడం అదృష్టకరమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధిలో వెనుకబడిన వేములవాడకు ఇప్పుడు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు.గత రెండేళ్లలో వేములవాడ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని అన్నారు. ధార్మిక, కార్మిక, వ్యవసాయ రంగాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. నేతన్నల కోసం యార్న్ డిపోను తీసుకువచ్చామని, మహిళా సంఘాల బలోపేతం కోసం 8 వేల వీఓ బిల్డింగ్‌లను వర్చువల్ విధానంలో సీఎం ప్రారంభించారని వెల్లడించారు.పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నియోజకవర్గ పరిధిలో 13 ప్రాంతాల్లో 33/11 సబ్‌స్టేషన్లకు మంజూరు తీసుకువచ్చామని పేర్కొన్నారు.నాకు రాజకీయాల కంటే అభివృద్ధే ముఖ్యం అని వారు స్పష్టం చేశారు... రైతుల సంక్షేమంపై నిజమైన హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందన్నారు. గతంతో పోలిస్తే ఈసారి వరి దిగుబడులు పెరిగాయని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు.తడిసిన ధాన్యం ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రైతులు వరి కొయ్యాలను కాల్చకుండా పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇచ్చట మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞన కేంద్రం ను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ హాజరైన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్దస్ జానయ్య మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు











# జగిత్యాల జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తాం

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## నర్సింగాపూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం కొరకు ఎమ్మెల్యే, కలెక్టర్ లతో కలిసి మంత్రి స్థల పరిశీలన

జగిత్యాల జిల్లా ప్రతినిధి :నీలగిరి వార్త మే 26

జగిత్యాల జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయం కొరకు నర్సింగాపూర్ గ్రామంలోని స్థలాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన కేంద్ర విశ్వ విద్యాలయం కొరకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ లతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. కేంద్రీయ విద్యాలయం నిబంధనల మేరకు జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామ పరిధిలో గల వాలంతరి భూములను రైతులకు సంబంధించిన పరిశోధనల కోసం ప్రత్యేక వ్యవసాయ క్షేత్రం మంజూరు చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని, ప్రత్యేకంగా కేంద్రీయ విద్యాలయం కొరకు స్థలం కావాలని జిల్లా మంత్రిగా నివేదించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. జగిత్యాలకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 437లో స్థలం కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని, ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆలోచన చేసి ముందుకు సాగుతున్నారని మంత్రి వివరించారు. జగిత్యాలకు మంజూరైన కేంద్రీయ విద్యాలయాన్ని నర్సింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం 6 ఎకరాల స్థలాన్ని సర్వే నెంబర్ 437లో కేటాయిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే రూ. 33 కోట్లతో ఐటిఐ, ఈ ఏటీసీ సెంటర్ ను ఇక్కడ ఏర్పాటు చేశామని వృద్ధ ఆశ్రమం సైతం ఇక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్ గా మారుతుందని తెలిపారు. చల్ గల్ లోని వ్యవసాయ పరిశోధనకు సంబంధించిన వాలంతరీ భూములను 12 ఎకరాలు కేంద్రీయ విద్యాలయానికి, యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి కేటాయించడం జరిగిందని వివరించారు. కేంద్రీయ విద్యాలయానికి రెండు ఎకరాల స్థలం సరిపోదని వివాదం నేపథ్యంలో



నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమిని కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాల కోసం చల్ గల్ లోని వ్యవసాయ క్షేత్రంలో మరిన్ని పరిశోధనలు జరగాల్సిన నేపథ్యంలో వ్యవసాయ పరిశోధనల భవిష్యత్తు అవసరాల కోసం అక్కడి భూములను అంతకుమించి కేటాయించే అవకాశం లేదని మంత్రి తెలిపారు. నర్సింగాపూర్ గ్రామంలోని భూముల ప్రతిపాదనలు జిల్లా అధికారుల ద్వారా కేంద్రీయ విద్యాలయ అధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని, ఇందుకు నిజామాబాద్ ఎంపీ అరవింద్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సహకరించాలని మంత్రి కోరారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జగిత్యాల టిఆర్ నగర్ నర్సింగాపూర్ గ్రామ శివారులో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ దగ్గర సర్వే నంబర్ 437 లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థల పరిశీలన చేయడం జరిగిందని, చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా, ప్రణాళికా బద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఆర్డీఓ మధుసూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీం, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి– శ్రీనివాస్, ఏఎంసీ ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి – లక్ష్మణ్, టిపిసిసి సెక్రటరీ బండ శంకర్, సర్పంచ్ వంశీ, కౌన్సిలర్ చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం, కూతురు రాజేష్, సురేష్, వీర బత్తిని శ్రీనివాస్, కత్రోజ్ గిరి, మల్లారెడ్డి, బోయినపల్లి శరత్ రావు, సాయి గంగారెడ్డి,ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ లను అరికట్టాలి.

కమాన్ పూర్ నీలగిరి వార్త మే 26

బాల్యవివాహాలను అరికట్టె బాధ్యత మనందరిపై ఉందని బుధవారం పేట సర్పంచ్ కన్నూరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారంపెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం, బుధవారంపేట్ రామయ్యపల్లి గ్రామములో గ్రామ సర్పంచ్ కన్నూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ బావు శ్రీదేవి నిర్వహించిన కార్యక్రమం లో బాల్య వివాహల నివారణకు సంబందించిన వివిధ విషయాలను చర్చించి, ప్రజలకు అవగాహనా కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా కేతిరి సమ్మయ్య కూతురు కేతిరి అక్షయా వివాహ వివరాలను , తన ఆధార్, పదవ తరగతి ధ్రువపత్రముల ప్రకారం పుట్టిన తేది నీ పరిశీలించి, మేజర్ గా 18 సంవత్సరాలు నిండి, 19 సంవత్సరాలు ప్రారంభమయ్యాయి అని నిర్ధారణ చేసుకోవడం జరిగింది. మరియు అంగన్వాడీ కేంద్రం లో పేరెంట్స్ తయారుచేసిన వంటకాలు( ప్రత్యేక రెసిపీ) ని పరిశీలించి, అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో , వార్డ్ సభ్యులు రాకేష్, చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, జ్యోతి ,ఎంజాల సతీష్, ప్రణయ్, మాటేటి శ్రీనివాస్, మణెమ్మ, శ్రీనివాస్, రాము, కన్నూరి కొమురయ్య, విద్యార్థులు, పేరెంట్స్,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

